





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

మంగళవారం 30 సెప్టెంబర్ 2025






## ఆదర్శంగా జలగం నగర్ పాఠశాల

మంత్రి పొంగులేటి

- ఏదులాపురం మున్సిపాలిటీలో ఈనాడు ద్వారా నిర్మిస్తున్న జలగం నగర్ జెడ్పీహెచ్.ఎస్. పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం సూర్య బ్యూరో:** జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి సోమవారం లెక్చరర్స్ కాలనీలో శంకుస్థాపన జరిగింది. మున్నేరు వరదలతో పాడైన పాఠశాల భవనం స్థానంలో రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఈనాడు సహాయనిధి ఆధ్వర్యంలో నిర్మించనున్న ఈ కొత్త భవనానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి కలిసి భూమిపూజ నిర్వహించారు.

2 లో..



## స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



2 లో..



**ఖమ్మం సూర్య బ్యూరో:** స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి అధికారులతో గ్రీవెన్స్ అనంతరం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ షెడ్యూల్ విడుదల చేసినట్లు తెలిపారు.



## సద్దుల బతకమ్మ లో 92 సవంత్సరాల వృద్దురాలు తులసమ్మ

2 లో..



## విలేజ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య(మేజర్‌న్యూస్)-** ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం అమలులో భాగంగా జిల్లా పంచాయతీల సమగ్రాభివృద్ధి కోసం విలేజ్ యాక్షన్ ప్లాన్‌ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా అన్ని శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా ఆది కర్మయోగి కార్యక్రమం క్రింద ఉన్న 130 గ్రామ పంచాయతీలలో విలేజ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయడం అత్యవసరమని స్పష్టంచేశారు. గ్రామాల అభివృద్ధి కోసం బోర్వెల్ మరమ్మతులు, కొత్త బోర్వెల్‌లు, రోడ్లు, వాటర్ ట్యాంకులు, విద్యుత్ సదుపాయాలు, వ్యవసాయ ఆధునికీకరణ, డ్రోన్ల వినియోగం, ట్రాక్టర్లు, వాటర్ సెట్స్, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, విద్యార్థుల కోసం డైనింగ్ హాల్స్, వైద్య సౌకర్యాలు, గ్రామాలలో పంట విస్తీర్ణం వివరాలు వంటి అంశాలను చేర్చి నివేదికలు సమర్పించాలని సూచించారు.



## దేవి ప్రసన్న ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

2 లో..

# ఆదర్శంగా జలగం నగర్ ప్రభుత్వ పాఠశాల..






ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ శ్రీజ, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస రెడ్డి, ఈనాడు యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఈనాడు కేవలం పత్రిక మాత్రమే కాదని, సమాజానికి అండగా నిలిచే శక్తిగా నిలుస్తోందని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశంలో ఎక్కడైనా విపత్తు సంభవించిన వెంటనే ఈనాడు సహాయనిధి ద్వారా బాధితులను ఆదుకోవడం, అవసరమైన చోట సాయం అందించడం వారి ప్రత్యేకత అని గుర్తు చేశారు. మున్నేరు వరదలతో తీవ్రంగా దెబ్బతిన్న ఈ పాఠశాల కోసం కేవలం 13 నెలల్లోపే రూ.2 కోట్ల



వ్యయంతో కొత్త భవనం నిర్మించడానికి ముందుకు రావడం వారి సేవా తపనకు నిదర్శనమని కొనియాడారు.

ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల కోసం కట్టుబడి పనిచేస్తుందని, అయితే ప్రభుత్వంతో పాటు సమాజం నుండి కూడా ఇలాంటి సేవా దృక్పథం అవసరమని మంత్రి పేర్కొన్నారు. ఈనాడు యాజమాన్యం చూపుతున్న ఉదాత్తత, సిబ్బంది అంకితభావం ప్రశంసనీయమని, సమాజంలో ఇలాంటి ఆలోచన మరింత విస్తరించాలని అభిప్రాయపడ్డారు. భూకంపం, వరద, అగ్నిప్రమాదం వంటి విపత్తుల సందర్భంలో ఈనాడు సహాయనిధి ద్వారా వెంటనే ముందుకు వచ్చి బాధితులకు అండగా నిలవడం వారి సేవాతత్పరతకు నిదర్శనమని పేర్కొన్నారు. పాఠశాలల నిర్మాణం, ఆసుపత్రులకు సాయం, బాధిత కుటుంబాలకు తోడుగా నిలవడం వంటి ఎన్నో కార్యక్రమాల్లో ఈనాడు ముందంజలో ఉందని ప్రశంసించారు. ఇది కేవలం సేవ మాత్రమే కాదని, సమాజం పట్ల ఉన్న నిజమైన కట్టుబాటు అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి...



ప్రతి శాఖ ఎన్నికల కమీషన్ ఆధ్వర్యంలో పనిచేసి ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సహకారం అందించాలని అన్నారు.

ఎంపిటిసి, జెడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో మండల ప్రత్యేక అధికారులు కీలకపాత్ర పోషించాలని అన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు.

వానాకాలం ధాన్యం కొనుగోలుకు పటిష్ట కార్యాచరణ సిద్ధం చేయాలని, గతంలో వచ్చిన ఇబ్బందులు పునరావృతం కాకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీ గడువు లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర అందేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన పరికరాలను సిద్ధం చేసుకోవాలని అన్నారు. క్రాప్ బుకింగ్ 50 శాతం మాత్రమే జరిగిందని, వ్యవసాయ విస్తరణ అధికారి తన పరిధిలో సాగు అవుతున్న పంట విస్తీర్ణం వివరాలు సేకరించి అక్టోబర్ 5 లోపు క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతకమ్మ లో 92 సవంత్సరాల వృద్దురాలు తులీసమ్మ

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్ )-సోమవారం సద్దుల బతుకమ్మ లో భాగంగా కొత్తగూడెం పట్టణంలోనీ నెహ్రు బస్తి లో 92 సవంత్సరాల వృద్దురాలు గుండిలపల్లి తులుసమ్మ బతుకమ్మ ఆటలో పాల్గొని ఆడటం అందరిని ఆశ్చర్య పరిచింది. తెలంగాణ బతుకమ్మ పండుగలకు ఆమె ఇచ్చే సంప్రదాయాలకు కట్టుబాట్లకు పలువురు ప్రశంసించి కొనియాడారు.

## స్థానికసంస్థల ఎన్నికలకు సిద్ధంకావాలి

### -ఎమ్మెల్యే జారెఆదినారాయణ

అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)- స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వేళ అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీనాయకులు ఐదుమండలాల కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు, పార్టీనాయకులు కార్యకర్తలు అభిమానులు కాంగ్రెస్ పార్టీఅనుబంధ సంఘాలు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే జారెఆదినారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాజీసర్పంచ్ లు, మాజీజడ్పీటీసీలు, మాజీఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్, మహిళాకాంగ్రెస్, ఎన్ ఎస్ యుఐ, కాంగ్రెస్ ఎస్ సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కిసాన్ సెల్ అధ్యక్షులు,సేవాదళ్ కాంగ్రెస్, గ్రామశాఖఅధ్యక్షులు, ఇందిరమ్మఇళ్లకమిటీ సభ్యులు.,సోషల్ మీడియా, కోఆర్డినేటర్స్ సతిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని అయన పిలుపునిచ్చారు.



## స్థానిక ఎన్నికల్లో సిపిఐ కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### -ముత్యాల విశ్వనాథం



పాల్వంచ,సూర్య (మేజర్న్యూస్)-మండలపరిధిలోని దంతెలబోర, నాగారం, బసవతారకకాలని ఎంపీటీసీల పరిధిలో పార్టీ ముఖ్య కార్యకర్తలతో జరిగిన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ రానున్న జెడ్పిటిసి, ఎంపీటీసీ,సర్పంచ్ ఎన్నికలలో భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యులు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో అభివృద్ధి పనులు నిర్వహించడంలో ప్రభుత్వం నుండి నిధులు రాబట్టి ప్రజలకు మంచి పరిపాలన అందించడంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్లు, ఎంపీటీసీలు, జెడ్పిటిసిని గెలిపించుకొని గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకొనుటకు సిపిఐ పార్టీ శ్రేణులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పార్టీ జిల్లా నాయకులు ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, కార్యకర్తలు ఎల్లంకి శివరావు, పోలేబోయిన వెంకటేశ్వరరావు, తాళ్ల వెంకటేశ్వర్లు(చంటి), పొందు రోశయ్య, నెల్లెల నాగరాజు, కంటే గోవర్ధన్, చంచలపురి శ్రీనివాసరావు, బానోత్ రంజిత్, సాయిలు వెంకన్న, మేక రాంబాబు, బాదావత్ శ్రీను, రెంటాల సుందర్రావు, బత్తుల గోపాలకృష్ణ, జర్పుల మోహన్, విజయ్రావు, సాయిలి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## దేవి ప్రసన్న ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డులలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఆడపడుచులు ఆటపాటలతో, కోలాట నృత్యాలతో సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఆధ్వర్యంలో బర్లిఫిట్ ఏరియాలో ప్రజలు ఎంతో ఆనందోత్సవాలతో కుల మత వర్గాలకు అతీతంగా అందరూ ఐక్యమత్యంతో వేడుకలను జరుపుకున్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా తంగేడు వివిధ రకాల పూలను సేకరించి బతుకమ్మలను పేర్చుటలో పోటీపడి అత్యంత భక్తి శ్రద్ధలతో ఆట, పాటలతో వేడుకలు నిర్వహించారు.

## విలేజ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి




సెప్టెంబర్ 30వ తేదీలోగా అన్ని గ్రామ పంచాయతీలలో ఆదిశేవా కేంద్రాలను ప్రారంభించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం విలేజ్ యాక్షన్ ప్లాన్ ను ఆన్లైన్ పోర్టల్లో నమోదు చేసే ప్రక్రియను ఐటీడీఏ పీవో రాహుల్ పర్యవేక్షించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అక్టోబర్ 2న ఆది కర్మయోగి అభియాన్ అమలవుతున్న అన్ని 130గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించాలనీ, ఆ గ్రామసభలలో ప్రజల అవసరాలు, అభివృద్ధి సూచనలు, కార్యాచరణలపై చర్చించి వాటిని ప్రణాళికల్లో ప్రతిబింబింపజేయాలని తెలిపారు. గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం సంబంధిత శాఖలు పరస్పర సమన్వయం కలిగి, ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా, సమయపాలనతో కార్యక్రమాలను అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# నియోజకవర్గ అభివృద్ధికై అహర్నిశలు శ్రమిస్తా

-మున్సిపల్ భవనం, దొంతికుంట అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం
-ఎమ్మెల్యే జారే
-ప్రభుత్వం. కేటాయించిన నిధుల వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే







**అశ్వారావుపేటటౌన్, సూర్య (మేజర్‌న్యూస్)-** అశ్వారావుపేట మున్సిపాలిటీలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం పర్యటించారు. దీనిలో భాగంగా గతంలో నిర్మించబడిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను డ్రా ద్వారా ఎంపిక చేసి ఇండ్లు కేటాయించారు. ఎంపీడీవో కార్యాలయంలో అర్హులైన మైనారిటీ మహిళలకు 83 కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అశ్వారావుపేట కొత్త మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.15 కోట్లు నిధులు మంజూరు చేసిందని ఈ నిధులతో నూతన మున్సిపాలిటీభవనంఆధునిక మున్సిపల్ మార్కెట్, పబ్లిక్ టాయిలెట్లు, దొంతికుంట చెరువులో ట్యాంక్ బండ్ అభివృద్ధి, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు చేపట్టబడనున్నాయని తెలిపారు. అశ్వారావుపేట దమ్మపేట మండలపల్లి చంద్రుగొండ బస్ స్టాండ్ ల అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలను తెలియజేసారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా కొత్త బీటీ రోడ్లు, రైతుల కోసం పంట పొలాలకు వెళ్లేందుకు గ్రావెల్ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణం కోసం కూడా నిధులు సమీకరించామని త్వరలోనే ఈ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని పేర్కొన్నారు

**-మున్సిపాలిటీ భవనం మాస్టర్ ప్లాన్ రెడీ**

మున్సిపాలిటీకి మంజూరైన రూ 15కోట్లలో రూ 7కోట్లతో అన్ని సదుపాయాలతో కూడిన నూతన మున్సిపల్ భవనాన్ని ఏర్పాటుచేస్తున్నమని, దాని ప్లాన్ ను మీడియా ముందు చూపించారు. అదే విధంగా దొంతికుంట చెరువు సుందరీకరణ సైతం వచ్చేనెలలో మొదటి వారంలోనే పనులు ప్రారంభించేలా చర్యలుతీసుకుంటున్నట్లు తెలియచేశారు. పెరాయి గూడెం డివైడర్ చివరినుండి వ్యవసాయ కళాశాల వరకు చిన్న డివైడర్ తో పాటుగా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రోడ్డును 17.5 గా వెడల్పు చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో మండలానికి 4గ్రామాలు సోలర్తో విద్యుత్ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. అదే విధంగా గండుగులపల్లిని మొదటగా సోలార్ పవర్ సిస్టమ్ అమరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూపల్లి ప్రమోద్, దండా బత్తుల నరేష్, తుమ్మా రాంబాబు ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, ఎమ్మార్వో రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, పలు శాఖల అధికారులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక, కంకర అక్రమ తరలింపుపై విచారణ జరిపించాలి

జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక, కంకర, మట్టి అక్రమ తరలింపుపై విచారణ జరిపించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇసుక, గ్రావెల్, కంకరకు అనుమతులు లేకున్నా కాంట్రాక్టర్లు ప్రభుత్వ పనులలో అక్రమ పద్ధతిలో, దొడ్డిదారిన రవాణా చేసుకుంటూ పనులు చేస్తున్నారని ఆరోపించారు. స్టాక్ పాయింట్లు ఏర్పాట్లు చేసుకొని మరి ఇసుక, కంకర దందా చేస్తున్న మమ్ముళ్ళ మత్తుకు అలవాటు పడిన కొంతమంది మైనింగ్, ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. పిర్యాదులు వచ్చినప్పుడు నాలుగు రోజులు హడావుడి చేయడం తర్వాత అటువైపున కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఎవరు ఎన్నికల్లో గెలిచిన ఇసుక ర్యాంప్ లు నడవకుండా ఉద్దేశపూర్వకంగా కుట్రలు చేసి లక్షల రూపాయలు నెలవారీ మమ్ముళ్ళు వసూలు చేసుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి పడేలా చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అక్రమ ఇసుక, కంకర, గ్రావెల్ తవ్వకాల్లో లక్షల రూపాయలు చేతులు మారుతున్న వైనంపై, పరోక్షంగా సహకరిస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణం నియోజకవర్గ పరిధిలో ఇసుక రీచ్ ల సర్వే నిర్వహించి ఇసుక ర్యాంప్ లు తెలరవాలని అదేవిధంగా గ్రావెల్ క్వారీలకు అనుమతులు మంజూరు చెయ్యాలని, బిల్లు తో కూడిన కంకర అందుబాటులో ఉండేటట్లు ఏర్పాటు చెయ్యాలని కోరారు. లేనియెడల జేబీపీ తరుపున పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మురళి, సోను తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

-గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు
- ఉద్యోగాలు సాధించిన వారికి ఘన సన్మానం



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-** జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం లో గత కొద్ది సంవత్సరాలుగా చదివి డీఎస్సీని రాసి ఆంధ్రాలో ఫిజికల్ డైరెక్టర్ గా ఉద్యోగం సంపాదించిన సంతోష్, గ్రూప్ 2 ఫలితాలలో ఉపేంద్ర ఎస్పైగా, భూక్యా రమేష్ సెక్రేట్రేయర్స్(ఏఎస్ఓ) లో, వెంగళరావు ఎక్చేంజ్ ఆఫీసర్ గా ఉద్యోగాలు సాధించారు. వీరికి గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడారు. జిల్లాకే వన్నె తెచ్చిన ఆణిముత్యాలు ఇలాంటి పేద విద్యార్థులను చదువుకోవడానికి నేడు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, వారి పరిపాలనలో ఇక రాబోయే కాలంలో ఎంతోమందికి అండగా నిలుస్తానని, పేద విద్యార్థి కష్టపడి చదివి గ్రంథాలయాలను ఉపయోగించుకొని ఉన్నత స్థానంలో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి కే. కరుణకుమారి గ్రంథపాలకురాలు మృదుల విద్యార్థులకు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఈఈ ట్రైబల్ వెల్ఫేర్‌గా బాధ్యతలు చేపట్టిన మధుకర్



భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్) - భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలోని ఇంజనీరింగ్ విభాగములో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్‌గా మధుకర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఐటీడీఏ ఇఇ ఇంజనీరింగ్ విభాగంలో ట్రైబల్ వెల్ఫేర్ గా పనిచేసిన సత్యానందం బదిలీపై హైదరాబాద్ వెళ్ళిన నేపథ్యంలో ఆయన స్థానంలో తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం పాల్వంచ డివిజన్ డీఈ గా విధులు నిర్వహిస్తున్న మధుకర్ ను పదోన్నతిపై భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలోని ఇంజనీరింగ్ విభాగానకు బదిలీ చేసారు. ఈఈ ట్రైబల్ వెల్ఫేర్‌గా బాధ్యతలు తీసుకున్న మధుకర్‌ను కార్యాలయంలోని సిబ్బంది ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఐటీడీఏ పీఓ రాహుల్



భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్)- ఆదివాసి గిరిజన పల్లెల ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో సద్దుల బతుకమ్మ పండుగ అనేది చాలా పవిత్రమైన పండుగని బతుకమ్మ వేడుకలు ప్రారంభమైన రోజు నుండి ప్రతిరోజు మహిళలు వివిధ రకాల పూలతో, వివిధ అలంకరణలతో వివిధ రూపాలతో బతుకమ్మలను తయారుచేసి చిన్న పెద్ద అందరు కలిసి చాలా సంతోషంగా పాటలు పాడుతూ బతుకమ్మల ఆటలు ఆడి ఒకరినొకరు సంతోషాన్ని పంచుకుంటారని చివరి రోజు తిరొక్క పువ్వులతో బతుకమ్మను చేసి ఊరంతా ఒకచోటికి చేరి పూజించుకునే సద్దుల బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచులకు గొప్ప పండుగ అని అన్నారు. ఈ క్రమంలో అందరు ఒకచోట గుమిగూడి ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ పెద్ద ఎత్తున ఊరేగింపుతో బతుకమ్మలను నిమజ్జనం చేసి సంతోషంగా గడుపుతారని ఆయన తెలిపారు.

# జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఘనంగా ఆయుధపూజ



కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్‌న్యూస్)-దసరా నవరాత్రుల వేడుకల్లో భాగంగా జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో సోమవారం ఆయుధ పూజను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆయుధ పూజ, అనంతరం వాహన పూజ జరిపారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల భాగంగా ఆయుధపూజలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఆయుధ పూజ, వాహన పూజ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్) నరేందర్, డీఎస్పీ రెహమాన్, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్యస్వామి, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, సైబర్ క్రైమ్ డీఎస్పీ అశోక్, సీఐలు, ఆర్‌ఐలు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# వృత్తివిద్యను అభ్యసించే విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకోవాలి

- ఏటీసీలు విద్యార్థుల సామర్థ్యాలు పెంచేందుకు దోహదం
- ఏటీసీల రూపకల్పనకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం
- రుద్రంపూర్‌లో ఏటీసీని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని





చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)– వృత్తివిద్యా కోర్సులు అభ్యసించే విద్యార్థులు సర్టిఫికెట్లకోసం కాకుండా వృత్తి నైపుణ్యాన్ని పెంచుకునే దిశగా శ్రమించాలని, అప్పుడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ ఏరియా, 4 ఇంక్లైన్లో అధునాతన సాంకేంతిక కేంద్రం (ఏటీసీ)ని సోమవారం అయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ వృత్తివిద్యను అభ్యసించే విద్యార్థుల సామర్థ్యాలు పెంచేందుకు ఏటీసీల్లో దోహదపడతాయని, గ్రామీణ ప్రాంతాల యువతకు, విద్యార్థులకు ఏటీసీలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. ఐటిఐలను ఏటిసీలుగా మారుస్తూ విద్యార్థులను టెక్నాలజీ రంగంలో ప్రోత్సహించేందుకు ప్రతుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, ఇది నైపుణ్య శిక్షణ విస్తరణలో ఒక కీలక అడుగున అభినందించారు. ఏటీసీల ద్వారా యువతకు పారదర్శకమైన శిక్షణ అయిందించడం ద్వారా రాష్ట్రము టెనాలజీ హబ్ గా అభివృద్ధి సాధిస్తుందన్నారు. కేంద్రాన్ని యువకులు సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, వట్టికొండ మల్లికార్జునరావు, నాయకులూ తోట రాజు, ప్రిన్సిపాల్ గొనెల రమేష్, సిబ్బంది, అధికారులు శోభన్ బాబు, బి రాము, నర్మద తదితరులు పాల్గొన్నారు.

# సెంటర్ లైటింగ్ పేరుతో రోడ్లు నాశనం

-తప్పిన ప్రమాదం, ప్రజల ఓపికకు పరీక్ష
- రెండు సంవత్సరాలుగా నత్తనడకన సాగుతున్న పనులు
-ఊరు మొత్తం తవ్వేసి, ప్రజలను ఇబ్బందుల్లోకి నెట్టివేత
-ఒక రోడ్ పూర్తి కాకుండా ఇంకోటి ఎందుకు? స్థానికుల ప్రశ్న







అశ్వారావుపేట ఆర్ సి, సూర్య( మేజర్ న్యూస్)– అశ్వారావుపేట పట్టణంలో సెంటర్ లైటింగ్ పనుల పేరిట రోడ్లు తవ్వకాలకు గురై రెండేళ్లుగా గందరగోళంలోనే ఉన్నాయి. పనులు పూర్తికాకపోగా, ఊరంతా తవ్వేసి అర్ధాంతరంగా వదిలేయడంతో ప్రజలు ఇబ్బందుల్లో పడిపోయారు. ఆదివారం ఉదయం పట్టణంలోని ఓ హెూటల్ ముందు నుంచి లారీ వెళ్తుండగా టైరు తగిలి ఎగిరిన రాయి నేరుగా అద్దాన్ని పగలగొట్టింది. అదృష్టవశాత్తు ఎవరూ గాయపడకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

**-ప్రజల ఆవేదన:**

సరైన ప్రణాళిక లేకుండా పనులు చేపట్టడం వల్లే ఇంత అవస్థలు వస్తున్నాయని, ఒక రోడ్డు పూర్తికాకముందే మరో రోడ్డును తవ్వేయడం వల్ల ఊరంతా గందరగోళంగా మారిందని మండిపడుతున్నారు. ఓపికకూ ఒక హద్దు ఉంటుందని, ఇంతకాలం సహించామని, ఇక మాతో ఆటలు ఆడితే భరించమని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. రోజూ లారీలు, బరువైన వాహనాలు వెళ్లడం, దుమ్ము ఎగరడం, రాళ్లు తగిలే ప్రమాదం, వ్యాపారులు నష్టపోవడం, పిల్లలు స్కూల్‌కి వెళ్లేటప్పుడు ప్రమాదం జరిగే అవకాశం, ఇవన్నీ ప్రజల దైనందిన జీవితంలో భాగమైపోయాయి.

**-పనుల స్థితి:**

ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రోడ్డు పనినీ సంవత్సరాల తరబడి పూర్తి చేయలేకపోతే, దాన్ని చేతగానితనం అనకపోతే ఇంకేమంటారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇదే సమస్యపై ఇప్పటికే పలు కథనాలు వెలువడ్డాయి. అయినా అధికారులు కదలకుండా ఉండిపోవడం ప్రజల్లో మరింత ఆగ్రహం రగిలిస్తోంది. కాంట్రాక్టర్ పనితీరు ప్రజల్లో ప్రశ్నలు రేకెత్తిస్తోంది. అధికారులు కళ్ళు మూసుకుపోయారా? లేక పాలకులు ప్రజల బాధలు పట్టించుకోరా? అన్న ప్రశ్న ఇప్పుడు ప్రతి నోట మార్మోగుతోంది. ఈ రోడ్డు పనుల గందరగోళం వెంటనే సరిచేయకపోతే ప్రజా ఆగ్రహం కట్టడి చేయలేనిది అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# సిపిఐలో భారీ చేరికలు

-కూనంనేని సమక్షంలో 220కుటుంబాలు సిపిఐలో చేరిక
-సేవల ఫలితంగానే సిపిఐని ఆదరిస్తున్ని నియోజకవర్గ ప్రజలు
-నియోజకవర్గంలో సిపిఐకి తిరుగులేదు
-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని



సుజాతనగర్, సూర్య (మేజర్ న్యూస్)– సుజాతనగర్ మండల సర్వారం, చుంచుపల్లి మండలం చుంచుపల్లి తండా, పాల్వంచ మండలం దండెలబోర గ్రామాలకు చెందిన 220 కుటుంబాలు ఆదివారం రాత్రి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో ఆదివారం రాత్రి సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సిపిఐలో చేరారు. వీరికి ఎర్రకండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని ఐదించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ప్రజల కష్టాలు గుర్తించి వారి సమస్యల పరిష్కారంకోసం కృషి చేసే మం ఎర్ర కడానిని పేర్కొన్నారు. గడిచిన ఇరవై నెలల కాలంలో ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారంకోసం అనునిత్యం క్రమిస్తున్నాని, పరకాల అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. నియోజకవర్గంలో సిపిఐకి తిరుగులేదని, ప్రజలకు అందిస్తున్న సేవలింగా ప్రజ సిపిఐని ఆదరిస్తున్నారన్నారు. నూతనంగా పార్టీలో చేరుతున్న వారు ప్రజాసేవలను విస్తరించడం ద్వారా పార్టీని మరింత అభివృద్ధి చేయాలని, వచ్చే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, నాయకులు రాంచందర్, బానోతు గోవిందు, మన్నెం వెంకన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## తోటి స్నేహితునికి మిత్రుల ఆర్థిక చేయూత



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)– ఇల్లందు పట్టణం స్థానిక కొత్త బస్టాండ్ ఏరియాకు చెందిన సాగర్ తల్లిదండ్రులతో పాటు ఒకకాలును కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. పట్టణంలోని హెూటల్లో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఇతను కొద్దిరోజుల క్రితం విజయవాడ హెూటల్లో పని నిమిత్తము రైలు ప్రయాణం చేస్తుండగా అనుకోకుండా రైలుకింద పడిపోగా తన ఒకకాలును కోల్పోయాడు. ఈ నేపథ్యంలో సాగర్ కు జరిగిన ప్రమాదం గురించి తెలుసుకున్న పట్టణంలో స్థానిక జేబీఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యాభ్యాసం చేసిన తన చిన్ననాటి స్నేహితులు తమకు తెలిసిన వెంటనే మిత్రులందరినీ కలిసి తమవంతుగా రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సాగర్ స్నేహితులు కడారి వెంకటేష్, వేణు, రాజేష్ , ఉపేందర్, యాసియా, కిషోర్, గడ్డం దిలీప్, మధు, రవీందర్ ఆర్థిక సాయం అందించడంలో తోడ్పడ్డారు. ఈ కార్యక్రమంలో కడారి వెంకటేష్, ఉపేందర్, యాహియా, గడ్డం శ్రీకాంత్, చిటికెల క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## “విజేతలుగా” భద్రాద్రి జిల్లా కబడ్డీ “బాలికల జట్టు”

–ట్రోఫీ కైవసం చేసుకున్న జిల్లా బాలికల జట్టు
–అభినందించిన కబడ్డీ జిల్లా అధ్యక్షులు ఆదినారాయణ, చైర్మన్ చీకటి కార్తీక్



చురేచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిజాంబాద్ లో25వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరిగిన 35వ అంతర్ జిల్లాల సబ్ జూనియర్ బాలబాలిక కబడ్డీ పోటీలో పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాలికల కబడ్డీ జట్టు ప్రథమ స్థానం సాధించి, విజేతలుగా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకున్నారని, భద్రాద్రి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే.స్వాతిముత్యం తెలియజేశారు. ఈ పోటీలో భాగంగా కబడ్డీ జిల్లా జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సెమీఫైనల్ కి దూసుకుపోయి సెమీఫైనల్ లో రంగారెడ్డి పై 40 పాయింట్లు సాధించి సునయాస విజయంతో ఫైనల్లో ప్రవేశించి, ఫైనల్ లో నల్గొండ జిల్లాపై 48 పాయింట్లు సాధించి, కబడ్డీ ఛాంపియన్స్ గా నిలిచారు. విజేతల ను కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జారే ఆదినారాయణ, జిల్లా చైర్మన్ చీకటి కార్తీక్ అభినందనలు తెలియజేశారు. ఈ టోర్నమెంట్ కు జిల్లా కోశాధికారి కూరాకుల నరేష్, సి హెచ్ రాంబాబు కోచ్ గా వ్యవహరించారు.

## పాల్వంచ టెన్నిస్ గ్రౌండ్‌ను సందర్శించిన ఎంపీ

పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)–పాల్వంచ పెద్దమ్మతల్లి గుడి పర్యటనలో భాగంగా ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి పాల్వంచ శ్రీనివాస్ కాలనీ మినీ స్టేడియం టెన్నిస్ గ్రౌండ్‌ను సందర్శించారు. గ్రౌండ్‌లో సదుపాయాల గురుంచి, అథ్లెటిక్ ట్రాక్, డ్రైనేజీ, ఎంట్రన్స్ రోడ్, గేట్, ట్రెక్కింగ్ గురుంచి జిల్లా టెన్నిస్, ఒలంపిక్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి ఎంపీకి వివరించారు. వివిధ క్రీడలకు సంబంధించి సౌకర్యాలు, సదుపాయాలు కోరగా ఎంపీ రాంసహాయం రఘురామిరెడ్డి ఎన్నికల అనంతరం వీటిపై చర్చిద్దామని అన్నారు. ఎంపీ రామసాయం రఘు రామిరెడ్డిని ఏటీపీ అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గంగిరెడ్డి యుగంధర్ రెడ్డి, వై.వెంకటేశ్వర్లు, అన్నం వెంకటేశ్వర్లు, మాజీ మార్క్ ఫెడరల్ కొత్వాల శ్రీనివాసరావు, కృష్ణారావు, పట్టణ యూత్ కాంగ్రెస్ మహేష్, కాపర్తివెంకటాచారి, మసూద్, కిషోర్, వంశీ, మనోజ్, పిల్లలు పాల్గొన్నారు.



# కాలువతో పోయేదానికి కోట్లు ఖర్చు పెడ్తున్నరు

## సీతారామ కాల్వలో ఉన్న కాల్వలు వాడట్లే



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** గోటితో పోయేదానికి గొడ్డలి వాడినట్లు సీతారామ కాల్వ లకు ఉన్న కాల్వ ను వాడకుండా ప్రభుత్వానికి కోట్లు ఖర్చు పెట్టిస్తున్నారు అధికారులు. భద్రద్రి కొత్తగూడెం సీతారామ ప్రాజెక్ట్ నుండి ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజక వర్గం లో రెండు ప్యాకేజీలు గా మెయిన్ కాల్వ నుండి నీరు తరలించేందుకు కాల్వల నిర్మాణానికి మూడు నెలల క్రితం సర్వే చేపట్టారు. ఇందులో భాగంగా మెయిన్ కాల్వ నుండి పెనుబల్లి మండలం అడవి మల్లెల లోని లంకాసాగర్ ప్రాజెక్ట్ను నింపేందుకు లింక్ కాల్వ నిర్మాణానికి సర్వే మొదలు పెట్టారు. గౌరరం రెవెన్యూ లో పార్థసారధిపురం గ్రామం వద్ద అడవిలో నుండి ప్రవహించే వరద కోసం ఇంతక ముందే 30 మీటర్ల కాల్వ ఉంది. ఈ కాల్వ పక్కనే సీతారామ లింక్ కెనాల్ కోసం సర్వే నిర్వహించారు. కొత్తగా నిర్మించే కాల్వ వల్ల 30 మంది చిన్నకారు రైతులు 25 ఎకరాలు వరకు భూములు కోల్పోతున్నారు. వీరిలో చాలా మంది గిరిజనులు హరిజన రైతులు వారికి ఉన్న ఎకరం అర ఎకరం భూమిని కోల్పోయి కనీసం భూమి లేకుండా మిగిలిపోతున్నారు. కొత్తగా నిర్మించే లింక్ కెనాల్ ను పక్కనే ఉన్న కాల్వ కు కలిపితే ఇక్కడ ఉన్న రైతులు భూములు కోల్పోకుండా ప్రభుత్వానికి కూడా రైతులకు చెల్లించే కోట్ల రూపాయల నష్ట పరిహారం మిగిలి ప్రజా ధనం వృధాకాకుండా ఉంటుంది. రైతులు ఈ కాల్వ గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి ఉన్న మాపింగ్ ప్రకారమే సర్వే చేస్తామంటూ రైతుల పొలాలలో నుండే సర్వే నిర్వహించి పాయింటింగ్ చేశారు. ఇప్పటికే గౌరరం రెవెన్యూ లో రైల్వే ప్రాజెక్ట్, రోడ్ల నిర్మాణాల కింద భూములు కోల్పోయారు. ఈ కెనాల్ నిర్మాణంతో ఉన్న కొంచెం భూమి కూడా పోయి కూలీలు గా మిగిలిపోయే పరిస్థితి వచ్చిందని రైతులు వాపోతున్నారు. ఇంతక ముందు ఉన్న కాల్వ ను కలుపుతూ సర్వే చేసి సీతారామ కాల్వ అలైన్మెంట్ మార్చి అక్కడ ఉన్న చిన్నకారు రైతులకు న్యాయం చేయాలనీ కోరుతున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే సత్తుపల్లి ఎంయల్ ఏ మట్టా రాగమయి దృష్టికి తీసుకెళ్లగా జిల్లా మంత్రుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేసేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు.

### ఉన్న వనరులు వాడి రైతులకు న్యాయం చేయాలి.....

### గాయం తిరుపతి రావు రైతు సంఘం నాయకులు



గౌరరం రెవెన్యూలో పార్థసారధి పురం గ్రామం వద్ద ఉన్న 30 మీటర్ల కాల్వ ను సీతారామ లింక్ కెనాల్ కోసం పరిశీలించి భూములు కోల్పోతున్న చిన్న కారు రైతులను ఆదుకోవాలి. లింక్ కెనాల్ నిర్మాణానికి గతంలో ఉన్న కాల్వ వాడటం వల్ల రైతులతో పాటు ప్రభుత్వానికి కూడా నష్ట పరిహారం చెల్లెంచే అవసరం లేకుండా కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదా అవుతాయి. ప్రభుత్వం చొరవ తీసుకుని కాల్వ మ్యాప్ ను మళ్ళీ పరిశీలించాలి.

**గాయం తిరుపతి రావు**

# బేడ బుడగ జంగాల ఆధ్వర్యంలో మహాన్నదానం

## భారీ సెట్టింగ్ లతో అమ్మవారి ఉత్సవాల





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ద:** దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఖమ్మం నగరం 21, 22, 24 డివిజన్ ల పరిధిలో బేడ బుడగ జంగాలు అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా, ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు. శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ సెట్టింగ్లు ఏర్పాటు చేసి అందులో దుర్గమ్మ వారిని ప్రతిష్ట చేసి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు విశిష్ట అలంకరణలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి వేలాదిమంది భక్తులకు అన్న వితరణ గావించారు. బేడా బుడగ జంగాల ఆరాధ్య దైవం అయినా దుర్గామాతను ప్రత్యేకంగా పూజించటం ఆనవాయితీగా వస్తున్న నేపథ్యంలో నగరంలో ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ మండపాలకు దీటుగా ఈ ప్రాంతంలో ప్రత్యేక సెట్టింగ్ ఏర్పాటు చేసి అమ్మవారిని పూజించటం బేడ బుడగ జంగాల ప్రత్యేకత. మహాన్నదాన కార్యక్రమంలో ఎలాంటి పొరపాటు జరగకుండా శ్రీ దుర్గ భవాని ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేసి వచ్చిన భక్తులకు అన్న వితరణ గావించారు.

# పార్శి బంధంలోని అమ్మవారి నవరాత్రుల్లో భాగంగా ఏర్పాటు చేసిన సరస్వతి పూజలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు 21 వ డివిజన్ మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ :** సరస్వతి పూజ ధాతలు వంగ సతీష్ , మహేశ్వరి దంపతులు. ఈ కార్యక్రమము లో పిల్లలమర్రి వెంకట్, వంగ రాజు,ఉదరపు శ్రీను, మంద నరేష్, మారం క్రాంతి, పెండం వెంకటరమణ,ఉధారపు వీరబద్రం,రజిత, లక్ష్మి, ఉమా, ఇమ్మిడి నాగలక్ష్మి,ఆషా, నవత, ధనలక్ష్మి, ప్రమీల, ఉమా రేణుక, స్వాతి, శాంతి, ఉదయ శ్రీ తదితరులు పాలుగొన్నారు.

# ప్రధాన ప్రెస్ క్లబ్లో ఏఏ పత్రికలు, ఏ ఏ ఛానల్స్ ఉన్నాయి

### ప్రధాన ప్రెస్ క్లబ్ కమిటీని వివరాలు అడిగిన డిప్యూటీ సీఎం

### ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ కి అభినందనలు తెలిపిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను శాలువాతో ఘనంగా సన్మానించిన మధిర ప్రధాన ప్రెస్ క్లబ్



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రమైన మధిర ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన ప్రధాన పత్రికలు ప్రధాన ఛానల్ తో ఏర్పాటైన మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రధాన ప్రెస్ క్లబ్ లో ఏ ఏ ఛానళ్లు, ఏ ఏ పత్రికలు ఉన్నాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ కమిటీని అడిగి నూతనంగా ఎన్నికైన కమిటీని ఆయన అభినందించారు. అనంతరం ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను శాలువా కప్పి బొకే అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పాగి బాలస్వామి చేకూరి వినోద్ గౌరవ అధ్యక్షులు మక్కెన నాగేశ్వరావు వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు మురళి కోశాధికారి పళ్ళపోతు ప్రసాద్ గౌరవ సలహాదారులు అట్లూరి సాంబిరెడ్డి, కొంగర మురళి, దనిశెట్టి శెట్టి శ్రీనివాసరావు, మిరియాల శ్రీనివాసరావు, రావిరాల శశి కుమార్, ఉపాధ్యక్షులు సుంకర సీతారాం, రావూరి కృష్ణ ప్రసాద్, సహాయ కార్యదర్శి లు వేములకొండ రాము, దుబాసి రాజేష్, ఎల్ రాజు, కంచి పోగు గణేష్ ప్రచార కార్యదర్శిలు పబ్బతి జగదీష్, పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, వేముల నవీన్, చల్లా శ్రీనివాసరెడ్డి, కటికల శ్యాము, తలారి రమేష్, కే కిషోర్ బాబు, కార్యవర్గ సభ్యులు కందుకూరు నరేష్, కోనా నరసింహారావు, గద్దల కళ్యాణ్, కోట రాకేష్, కోట వెంకటో, ఇరుగు పుల్లారావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతకమ్మ సంబరాలకు సిద్ధమైన చిన్నారులు



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ :** రాపర్తి నగర్ 2 కు చెందిన చిన్నారులు ఎంగిలి పూలే బతుకమ్మ నుండి నేటి సద్దుల బతుకమ్మ సంబరాలలో మే ము సైతం అంటు అందరిని ఆకట్టుకుంటున్నారు.. చిరంజీవి వీక్షిత-రిషికలు తెలంగాణ ఆడపడుచులందరికి బతకమ్మ శు భాకాంక్షలు తెలియచేసారు..

# సింగరేణి ఎంపీటీసీ స్థానాన్ని ఎస్సీలకు కేటాయించాలి...



### గ్రీవెన్స్లో ఖమ్మం కలెక్టర్ కు వినతి..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 29)మండల కేంద్రంలోని సింగరేణి గ్రామపంచాయతీలో ఎస్సీ సామాజిక వర్గం జనాభా అధికంగా ఉందని పంచాయతీలోని రెండు ఎంపీటీసీ స్థానాల్లో ఒకదానిని ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించాలని కోరుతూ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ డే లో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డికి వినతి పత్రం అందజేశారు.సింగరేణి మండలం లో 16 ఎంపీటీసీలలో ఒక స్థానం కూడా ఎస్సీలకు కేటాయింపు జరగలేదని వినతిలో తెలిపారు. ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్లలో సింగరేణి మండల ఎస్సీలకు అన్యాయం జరిగిందని దాన్ని సరి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు ఆదెర్ల రాములు,సింగరేణి మండల కన్వీనర్ బోగిళ్ళ వెంకటేశ్వర్లు, నాయకులు సోమందుల నాగరాజు,ఎర్రబెల్లి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# (మూల నక్షత్రం) శ్రీ సరస్వతి దేవి అలంకారంలో శ్రీశ్రీశ్రీ మరెమ్మ అమ్మవారు దర్శనం

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 29 :** 0 మునిసిపాలిటీ పరిధి ఎన్ఎస్పి క్రాస్ రోడ్ తిరువూరు వెళ్లే రోడ్డు ప్రక్కన గల ప్రముఖ శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారు (మూల నక్షత్రం) శ్రీ సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు అందులో భాగంగా దేవాలయ వ్యవస్థాపకులు మేచర్ల నాగమల్లేశ్వరరావు మాణిక్యమ దంపతుల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నటువంటి నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు సుమారుగా 40 మంది కి నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిల్స్ పలకలు వితరణ చేశారు అర్చకులు నడుమ వేద మంత్రాలతో ఆ మారెమ్మ తల్లిని భక్తులు రోజు రోజు కు పూజాలంకారాలతో ఉత్సాహభరితంగా పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం నాటికి 8వ రోజుగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి అనేక మంది మహిళా భక్తులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి





**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, సూర్య బ్యూరో :** ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వేంసూరు మండలం కందుకూరు గ్రామానికి చెందిన గొర్ల ముత్తారెడ్డి, గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యం కారణంగా తమ స్థలంలో అక్రమంగా కాలువ తవ్వారని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ కు రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఖమ్మం నగరం మమత రోడ్డుకు చెందిన సాంబశివరావు, తనకు స్వాతంత్ర సమరయోధుల పెన్షన్ వస్తున్నదని, తనకు ప్రభుత్వ ఇండ్ల స్థలం లేదా వ్యవసాయ భూమి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం ఎస్.ఆర్. అండ్ బి.జి.ఎన్.ఆర్. కళాశాల మైదానం నందు దీపావళి షాపులు ఏర్పాటు చేయటకు అనుమతి ఇప్పించాలని కోరుతూ వ్యాపారస్థులు దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డి విభాగం పర్యవేక్షకులకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# కళలకు పుట్టిల్లు వైరా




**వైరా సూర్య ఆర్సీ :** వైరామండలానికి చెందిన మొగిలి ఎంటర్టైన్మెంట్స్ నిర్వాహకులు మొగిలి గుణకర్ నిర్వహించిన ఆనందోబ్రహ్మ కార్యక్రమం అందరిని ఆకట్టుకుందని ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు ఖమ్మం భక్తరామ దాసు కళా క్షేత్రంలో మొగిలి ఎంటర్టైన్మెంట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఆనందోబ్రహ్మ కామెడీ హంగామా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ కాప మురళీకృష్ణ మాట్లాడుతూ ఆనందోబ్రహ్మ కార్యక్రమం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుందని మొగిలి గుణకర్ అంచలంచందగా ఎదుగుతూ ఎన్నో స్క్రిప్టను చేస్తూ మిమిక్రీ ఆర్టిస్టుగా నవ్వుల మొగిలిగా మంచి పేరు తెచ్చుకున్నారని ఈ సందర్భంగా తెలిపారు .హాస్య కార్యక్రమాలు నిర్వహిస్తూ మొగిలి ఎంతోమంది ప్రేక్షకులను ఆకట్టుకున్నాడని తెలిపారు. చిన్నచిన్న వేషాలు వేస్తూ సీరియల్ లో నటిస్తూ అంచ లంచలగా ఎదుగుతున్న మొగిలి గుణకర్ ను అభినందించారు. ఎంతోమంది కళాకారులు తీర్చిదిద్దిన కళాకారుల గుమ్మం ఖమ్మం ఈ సందర్భంగా పేర్కొన్నారు.వైరాకు చెందిన అనేక మంది కళాకారులు ఈ భక్త రామదాసు కళాక్షేత్రంలో నెల నెల వెన్నెల పేరుతో నాటిక పోటీలు నిర్వహించి కళాకారులను ప్రోత్సహిస్తున్నారని అంతరించిపోతున్న కళలను పునరుద్ధరిస్తూ కళామతల్లి ముద్దుబిడ్డలుగా నిలిచిపోతున్నారని తెలిపారు ఈ ఆనందోబ్రహ్మ కార్యక్రమంలో వైరాకు చెందిన అనేకమంది కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థ ఏర్పాటుపై అవగాహన





**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజనపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, సూర్య బ్యూరో :** రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థ ఏర్పాటుపై అవగాహన కల్గి ఉండి అర్హత కలిగిన గృహ వినియోగదారులు ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి అధికారులతో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బీజిలి యోజనపై సమీక్ష నిర్వహించారు. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బీజిలి యోజన పథకం, సేవా పర్వ్ పై సంపూర్ణ వివరాలను తెలంగాణ నార్త్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎస్ఈ శ్రీనివాస చారి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజనపథకం ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవా పర్వ్ పేరిట అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఇంటిపై కప్పుపై సౌర ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుంటే ఇంటి యజమానులకు విద్యుత్ ఖర్చు తగ్గడంతో భారీ ప్రయోజనం కలుగుతుందని, అర్హత ఉన్న కుటుంబాలు www.pmsuryaghar.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించడంలో ఈ పథకం ముఖ్య పాత్ర పోషిస్తుందని, ఇంటిపై 1 కిలో వాట్ సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు 30 వేల రూపాయలు, 2 కిలో వాట్ ఏర్పాటు 60 వేల రూపాయలు, 3 కిలో వాట్ ఏర్పాటు 78 వేల రూపాయలు సబ్సిడీ వస్తుందని, మిగిలిన నిధులు బ్యాంకు లోన్ ద్వారా సమకూర్చుకోవచ్చని అన్నారు. ఆసక్తి గల ప్రజలు ముందస్తుగానే తమ ఇండ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కోరారు. సొంత ఇల్లు ఉన్న అధికారులు వెంటనే తమ ఇంటిపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవాలని, ఈ పథకం గురించి ఇతర వివరాల కోసం టి.జి. ఎన్.పి.డి.సి.ఎల్. హెల్ప్ లైన్ 1912 కు, ఇంకా సంబంధిత ఏఈఈ/డీఈ కార్యాలయాలను సంప్రదించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల అక్షరబ్యాసన అక్షరాలు రాయించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** దసరా నవరాత్రులు సందర్భంగా సోమవారం నాడు అమ్మ వారి స్వరస్వతి అవతారం మూల నక్షత్రం సందర్భంగా పట్టణం లో గల సరస్వతి అమ్మ వారి గుడి సన్నిధిలో సుమారు 200 మంది చిన్నారులకు వెద మంత్రాలతో అక్షరబ్యాసం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో భాగంగా మట్టా దయానంద్ వ్యక్తి గత సహాయకుడు బత్తుల భరత్ కుమార్ కుమారుడు, ఎమ్మెల్యే డ్రైవర్ వంగల ప్రకాష్ గౌడ్ కుమారుడు ,సత్తుపల్లి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మిశెట్టి గణేష్ కుమారుడు అక్షరబ్యాసం ను సరస్వతి మాత గుడి లో జరగ్గ చిన్నారులను ఎమ్మెల్యే దంపతులు ఆశీర్వదించి, పలక, బలపం తో అక్షరాలు రాయించి ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏ ఎమ్ సీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, సీనియర్ నాయకులు కమల్ పాషా, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, మహిళా, యూత్, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవ సంబరాలు

## మహా అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఐఎన్టీయూసీ నాయకులు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** పట్టణంలోని జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ , మేనేజర్ రాజేశ్వరరావుల ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఐఎన్టీయూసీ బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ ప్రత్యేక పూజలలో పాల్గొని జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ శ్రీ దుర్గా దేవి అమ్మవారి సన్నిధిలో ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన మహా అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.దేవీ నవరాత్రి ఉత్సవాలలో క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో నవరాత్రులలో తొమ్మిది రోజులు పూజలు నిర్వహించి , దసరా సంబరాలు చేసుకోవాలని తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ సింగరేణి ఉద్యోగులు మరియు కుటుంబ సభ్యులపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు , ఐఎన్టీయూసీ బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , రామారావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె. వి.ఆర్ - సి.హెచ్.పి ) , ఓల్డ్ సి.హెచ్.పి ఇంచార్జ్ చంద్రమౌళి , మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ కాజా , చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుదర్శన్ , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , ఐవీ రెడ్డి , సురేష్ , రఘువీర్ , నరేందర్ , ఓం సాయి , రమేష్ , అశోక్ , బాలు , తిరుమల రావు , పొట్టి కిరణ్ , రామచందర్ , సందీప్ , హరికుమార్ , శ్రీధర్ , రవిశంకర్ , షఫ్రక్ బాబు , ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగస్తులు పాల్గొన్నారు.





# శ్రీరామ్నగర్‌లో స్ట్రీట్ బోర్డులు ఏర్పాటు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లో గల శ్రీరామ్ నగర్ లో శ్రీ రామ్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ, రైసింగ్ కిడ్స్ స్కూల్ సహకారంతో స్ట్రీట్ బోర్డులు సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దండి రంగారావు, బిఆర్ఎస్ నాయకుడు మైబల్ సాబ్ , కాలనీ సభ్యులు హుస్సేన్, శ్రీరాముల రమేష్ కుమార్, పరుచూరి కృష్ణారావు, శ్రీనివాస్ రెడ్డి, పోరండ్ల శ్రీకాంత్, హేమ సుందర్, చారి, భాస్కర్ రెడ్డి, వీరన్న ,రైజింగ్ కిడ్స్ ప్రిన్సిపాల్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలి






రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్

**ఖమ్మం, సూర్య బ్యూరో :** ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో సోమవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోహాఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు.హారెండు విడతలలో స్థానిక సంస్థలను, 3 విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి. నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను చేపట్టే రిపోర్ట్ అందించాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసేలా, ఎంసిసి నిబంధనలకు విరుద్ధంగా అర్బన్ ప్రాంతాలలో, సోషల్ మీడియా ద్వారా ఉల్లంఘనలు చేస్తే వారిపై ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూహాఖమ్మం జిల్లాలో స్థానిక సంస్థలు రెండు విడతలలో, గ్రామ పంచాయతీ 3 విడుతలలో ఎన్నికలు జరగనున్నాయని కలెక్టర్ తెలిపారు. 183 గ్రామాలకు మొదటి దశలో, 196 గ్రామాలకు రెండవ దశలో, 192 గ్రామాలకు మూడో దశలో ఎన్నికలు జరుగుతాయని అన్నారు. 10 మండలాల చొప్పున రెండు దశలలో జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరుగుతాయని అన్నారు. ఎంసిసి నియమ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామని, సిబ్బందికి ఎన్నికల విధుల నిర్వహణ పట్ల శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరంహాజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులతో మాట్లాడుతూహాఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఎంసిసి నిబంధనల పక్కాగా అమలు కావాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు పూర్తిగా తొలగించాలని అన్నారు. ప్రతి మండలం పరిధిలో ఎఫ్.ఎస్.టి/ ఎస్.ఎస్.టి. టీములను ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు సందర్శించి అవసరమైన వసతులు ఉన్నాయో లేదో రిపోర్ట్ అందించాలని కలెక్టర్ ఆదేశించారు.హాప్రతి రోజూహారిపోర్ట్ లుహాసకాలంలో అందేలా మండల స్థాయిలో పటిష్ట వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో 6 డి.ఆర్.సి. లు ఏర్పాటు చేయాలని,హాఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత నామినేషన్, ఉప సంహరణ, స్క్రుటిని, గుర్తుల కేటాయింపు సరిగ్గా జరిగేలా ఎంపీడీవో మండలంలో బాధ్యతలు స్వీకరించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ రోజు చేయాల్సిన విధులను సంపూర్ణంగా తెలుసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా ఒక్క రీ-పోల్ జరగడానికి వీలు లేదని అన్నారు. ఎన్నికల శిక్షణా కార్యక్రమాలకు హాజరుకాని సిబ్బందికి వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ మండల అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాలు ఎక్కడ అందుబాటులో ఉన్నాయి పరిశీలించాలని, కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నుంచి చెక్ చేసే విధంగా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల సమయంలో వచ్చే ఫిర్యాదులను పరిశీలించేందుకు ప్రత్యేకంగా వ్యవస్థ మండల స్థాయిలో ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇకనుంచి ఎటువంటి సమావేశాలు నిర్వహించాలన్న తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలోహాజెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జిల్లా నోడల్ అధికారులు, ఎంపిడివో లు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం




**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ విజయ కోదండరామ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో శ్రీ దుర్గా దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారు దేవీ నవరాత్రుల్లో భాగంగా సోమవారం 8వ రోజు ఆలయ అర్చకులు వేదాంతం రాధాకృష్ణమాచార్య లు అమ్మవారిని సరస్వతీ దేవి అలంకారంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సరస్వతీ పూజ సందర్భంగా దాతలు కోనా. లిఖిత్ నందన్ష,డి. విరాట్,కోనా. ఘుమణశ్రీ,డి. ఆయనా, బి.వేదాంత సాయి సహకారంతో పిల్లలకు పుస్తకాలు పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భగవద్గీత పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు భగవద్గీత పుస్తకాలను, పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి భవద్గీత పుస్తకాలను ఆలయ అర్చకులు, శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు జంగా. గుర్నాథరెడ్డి, కోనా. రమేష్,బాణాల. అవినాష్,కుర్రు. గోపి, తలప రెడ్డి అయ్యప్ప రెడ్డి, దండమూడి సతీష్, బాణాల ప్రవీణ్ చేతుల మీదగా పిల్లలకు అందజేశారు.

# గ్రూప్ వన్ కుఎంపికైన ఉద్యోగులను సన్మానం




**ఖమ్మం సూర్య ప్రతినిధి :** ఖమ్మం నగర పాలక సంస్థలో వార్డ్ ఆఫీసర్గా, జూనియర్ అకౌంటెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు నెల్లూరి సింధు, మద్దినేని మురళి, గ్రూప్%-%1 లో ఎంపిక కావడం తో వారిని అభినందిస్తూ మున్సిపల్ కమిషనర్ కమిషనర్ అభిషేక్ అగస్త్య సోమవారం తన చాంబర్లో వారిని శాలువా కప్పి, స్వీట్ తినిపించి సన్మానించారు.

# శ్రీ షిరిడి సాయి మందిరంలో మహా అన్నదానం




## మందిరంలోసరస్వతి పూజలు

**వైరా సూర్య ఆర్సీ :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డులో ఉన్న శిరిడి సాయి మందిరంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుద్ధ సప్తమి సరస్వతి దేవి అవతారం (మూలా నక్షత్రం) రోజున పిల్లలకు విద్యార్థిని విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. అక్షరాభ్యాస కార్యక్రమంలో 200 మంది విద్యార్థిని విద్యార్థులు పిల్లలు పాల్గొన్నారు. అనంతరం మందిరంలో మహా అన్నదాన కార్యక్రమానికి రెండు కౌంటర్లు మరియు మహిళలకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు మందిరంలో జరిగిన మహా అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు లగడపాటి బోస్ మాదినేని దుర్గాప్రసాద్ తల్లప్ప రెడ్డి గోపాలకృష్ణారెడ్డి మిద్దె సుబ్బారావు నల్లమోతు వెంకటేశ్వరరావు ప్రారంభించారు. మహిళల ప్రత్యేక కౌంటర్ ను ఐదో వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత ప్రారంభించారు అనంతరం ఆమె మాట్లాడుతూ భక్తులు కోర్కెను తీర్చే చల్లని తల్లి దుర్గమ్మ అని అన్నారు దుర్గాదేవి నవరాత్రుల పురస్కరించుకొని మహా అన్నదానం చేపట్టటం గొప్ప కార్యక్రమం అని అన్నారు అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న అన్నారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం మూల నక్షత్రం రోజున అమ్మవారు సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు

# అటవీ సంరక్షణ కమిటీల అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతుంది డిప్యూటీ సీఎం

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా వన సంరక్షణ సమితి సభ్యులకు జీవనోపాధి పరికరాల పంపిణీ




**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**అడవులు మరియు సరిహద్దు ప్రాంతాలలో నివసించే ప్రజల సాధికారత కోసం అటవీ శాఖ ఏర్పాటు చేసిన స్వయం సహాయక బృందాలు వన సంరక్షణ సమితి సభ్యుల జీవనోపాధి అభివృద్ధి కోసం ఖమ్మం జిల్లా అటవీ శాఖ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ ఆదేశానుసారం అనేక కార్యక్రమాలు చేపడుతుంది. దీనిలో భాగంగా మధిర రేంజ్లోని గుంటుపల్లి గ్రామ వన సంరక్షణ సమితి సభ్యుల జీవనోపాధి మరియు సామాజిక-ఆర్థిక అభివృద్ధి కోసం వివిధ జీవనోపాధి యూనిట్లు మరియు పరికరాలు సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా వన సర్కాశన్ సమితి సభ్యులకు 115 పవర్ టిల్లర్లు 10 యూనిట్లు రోటేవేటర్లు - 11 ట్రాక్టర్ కల్టివేటర్లు యూనిట్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఈ కమిటీలు అటవీ సంరక్షణలో మాత్రమే కాకుండా గ్రామీణ కుటుంబాలకు జీవనోపాధి అవకాశాలను అందించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ పథకాలు సభ్య కుటుంబాల ఆర్థిక సాధికారతకు వీలు కల్పిస్తాయని, ప్రకృతి పరిరక్షణతో పాటు సమాజం యొక్క సమగ్ర అభివృద్ధికి అటవీ సంరక్షణ కమిటీలు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ 234 మంది లబ్ధిదారులు గాను 155 యూనిట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వీటితోపాటు వన సంరక్షణ సమితి సభ్యులకు టెంట్ హౌస్, ఫోటో స్టూడియో, ఇనుప కేంద్రీకరణ యూనిట్లు, పేపర్ ప్లేట్ల యంత్రం, టైలరింగ్ యంత్రాలు, మినీ ఆయిల్ యంత్రం మొదలైనవి పంపిణీ చేయనున్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా, అటవీ సంరక్షణ కమిటీ సభ్యులు అటవీ శాఖ మరియు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర ఎఫ్ఆర్ఓ శ్రీనివాస రెడ్డి , డివైఆర్ఓ వెంకట లక్ష్మి, ఎఫ్ ఎస్ ఓ ఎస్ సురేష్, పాకిరయ్య, ఎఫ్ బి ఓ ఎస్ రాజేందర్, విజయ్, లలిత, లింగేష్, రమేష్ సత్యకృష్ణ, వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు

## సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**డిఆర్డీవో ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు**

**ప్రకృతిని అమ్మగా కొలిచే పవిత్రమైన పండుగ బతుకమ్మ**

**పెవిలియన్ గ్రౌండ్, కలెక్టర్ క్యాంప్ కార్యాలయాల్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




**ఖమ్మం, సూర్య బ్యూరో :** సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపం, ప్రకృతిని అమ్మగా కొలిచే పండుగ బతుకమ్మ అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. తొమ్మిదవ రోజు సోమవారం సాయంత్రం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్, కలెక్టర్ క్యాంపు కార్యాలయాల్లో అట్టహాసంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ దంపతులు పాల్గొన్నారు. ముందుగా గౌరమ్మ తల్లికి పసుపు, కుంకుమ తో పూజించి మహిళలతో కలిసి మెలసి బతుకమ్మ ఆడి వారిని ఉత్తేజపరిచారు. తొమ్మిది రోజుల పాటు గౌరమ్మను కొలుచుకొంటూ బతుకమ్మలు పేర్చి ఆడుతూ, పాడుతూ మహిళలు సంబురంగా అమ్మవారిని కొలుస్తూ సంతోష వాతావరణంలో పండుగ నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకలలో జిల్లాలోని వివిధ వర్గాల మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.... అంటూ ఆట పాటలతో సందడి చేసారు. ఈ వేడుకల్లో డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల అధికారులు, మహిళా ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు




**ఖమ్మం, సూర్య బ్యూరో :** పోలీస్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో సోమవారం పోలీస్ పరేడ్ మైదానంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేడుకల సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆయన సతీమణి నిష్టాశర్మ గౌరమ్మకు పూజ చేసి ప్రారంభించారు. పోలీస్ కుటుంబాలు బతుకమ్మలను వివిధ రకాల పూలతో పేర్చి రంగు రంగుల బతుకమ్మలుగా సుందరంగా పేర్చారు. పెద్ద ఎత్తున బతుకమ్మలను మహిళలు తీసుకొచ్చి ఒకే చోట ఉంచి పాటలు పాడుతూ చప్పట్లను వేస్తూ, కోలాటాలు ఆడి ఆహ్లాదకర వాతావరణంలో ఆనందంగా జరుపుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో రావడంతో పరేడ్ గ్రౌండ్స్ కోలాహలంగా మారింది. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా %ఒ%అర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం,ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీలు సుశీల్ సింగ్, %=×% లు కామరాజు, శ్రీశైలం, సురేష్, సిఐలు కరుణాకర్, చిట్టిబాబు, పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థిని భవిష్యత్తుకు లయన్స్ క్లబ్ అండ

**చదువుకు ఆర్థిక స్తోమత అడ్డుగా ఉంటే లయన్స్ క్లబ్ ను సంప్రదించండి - లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ జగదీష్**



**ఖమ్మం వైద్యభాగం సూర్య :** ఖమ్మం నగరానికి చెందిన అంగవైకల్యుడైన నిరుపేద బావ్ సింగ్ కుమార్తె అనూష పదో తరగతి చదువుతున్న నేపథ్యంలో ఆమె చదువుకి చదివించే హార్దిక స్తోమత లేనందువలన ఈ విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ జగదీష్ వారిని పిలిపించుకొని తక్షణమే 7000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు మానవతవాదం చాటుకున్నారు డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ ఏ నిరుపేద విద్యార్థి అయినా చదివించేంత ఆర్థిక స్తోమత లేనటువంటి సందర్భమే ఉంది అనుకుంటే లైన్స్ క్లబ్ ని సంప్రదించండి లయన్స్ క్లబ్ తోచిన సహాయం అందిస్తుంది అని తెలిపారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ కు మరియు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ జగదీష్ కి అంగవైకల్యుడైన బావ్ సింగ్ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి దుర్గా నాగేశ్వరావు మరియు కోకిల విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెనుబల్లి మండలం వంగ ముత్యాల బంజర్ గ్రామంలోని వంగా సుబ్బయ్య గారి వీధిలో దుర్గా అమ్మవారి మండపంలో సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

ఈ సందర్భంగా బాల బాలికలు అమ్మవారిని దర్శించి విద్యాభ్యాస పూజను నిర్వహించారు.

తిరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ గేయాలతో, కోలాటాలతో బతుకమ్మ ఆటలాడారు. సరస్వతి అమ్మవారికి విద్యానుగ్రహం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు అధికారులకు శిక్షణ



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు మండలం లోని ఉపాధ్యాయులు, ఇతర శాఖల అధికారులకు సోమవారం జూలూరుపాడు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల విధులలో పాల్గొనే అధికారులకు జూలూరుపాడు ఎంపీడీఓ తాళ్లూరి రవి పలు కీలక సూచనలు చేసారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మండల విద్యాధికారి జుంకీలాల్,ఎంపీఓ తులసీరామ్,శిక్షకులు సుధాకర్ రెడ్డి,సంపత్,ఎన్నికల ప్రిసైడింగ్,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పాల్గొన్నారు.

## దమ్మపేట సర్పంచ్ పీఠానికి యాదవులకు అవకాశం కల్పించాలి - తాళ్ల శంకర్..



**దమ్మపేట, సూర్య (మేజర్న్యూస్) -** దమ్మపేట సర్పంచ్ రిజర్వేషన్ బీసీ (మహిళా ) ఖరారు కావడంతో బీసీకి అర్హులైన యాదవులకు సర్పంచ్ పీఠానికి అవకాశం కల్పించాలని స్థానిక యాదవ సంఘం యువజన నాయకుడు తాళ్ల శంకర్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. దమ్మపేటకు సంబంధించి ఇంతవరకు జరిగిన ఎన్నికలలో ఏనాడూ యాదవులకు అవకాశం కల్పించలేదని ఈ క్రమంలోనే సర్పంచ్ పీఠానికి బీసీ రిజర్వేషన్ కావడంతో జరగబోయే స్థానిక ఎన్నికలలో స్థానిక నాయకులు బీసీ యాదవులకు అవకాశం కల్పించి బీసీలపై ఉన్న ప్రేమను నిరూపించుకోవాలని ఆయన కోరారు. స్థానికంగా బీసీ యాదవుల ఓటింగ్ కూడా అధికంగానే ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

## స్థానిక ఎన్నికల రిజర్వేషన్ లో ఎస్సీలకు మొండి చేయి

**మాల మహానాడు నాయకులు బొజ్జా రమేష్**



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) -** స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ లలో ప్రభుత్వం ఎస్సీలకు మొండి చేయి చూపించి ఎస్సీ కులస్తులకు అన్యాయం చేసిందని మాల మహానాడు నియోజకవర్గ నాయకులు బొజ్జా రమేష్ సోమవారం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పాటు ఆయన నాటినుండి ఎస్సీ కులస్తులపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఈ క్రమంలోనే నియోజకవర్గ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ లలో ఎక్కడా ఎస్సీలకు చోటు లేకుండా చేయటం బాధాకరమన్నారు. ఓట్లు వేయటానికే కానీ ఓట్లు వేయించుకోవడానికి ఎస్సీలు పనికిరారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ దిశలోనే రిజర్వేషన్లు వెల్లడించిన తీరులో ఎస్సీలపై ప్రభుత్వానికి ఉన్న కపట ప్రేమ బయటపడిందన్నారు. రానున్న ఎన్నికలలో ఎస్సీలకు అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అక్టోబర్ 3వ తేదీ సెలవు ప్రకటించాలని ధర్నా



**టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్)-** సింగరేణి కార్మికులకు అక్టోబర్ 3వ తేదీ దసరా పండుగ సెలవుగా ప్రకటించాలని కోయగూడెం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు కార్యాలయం ముందు ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించి మేనేజర్ కు వినతి పత్రం అందజేసారు. నాయకులు తెలిపారు. అనంతరం బ్రాంచ్ సహయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగరేణి కార్మికులు ఎంతో ఘనంగా జరుపుకొనే, దసరా పండుగ సెలవు, అక్టోబర్ మూడో తేదీకి మార్చాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి, దసరా ఒకేరోజు రావడంతో,కార్మికులు కొంత అయోమయ పరిస్థితిలో ఉన్నారని, సింగరేణి యజమాన్యం దీనిపై ఆలోచించి, దసరా సెలవు తేదీని, అక్టోబర్ మూడుకు మార్చాలని కోరారు. గాంధీ జయంతి, దసరా పండుగ పూర్తి విరుద్ధ పండగని, గాంధీ జయంతి రోజు ఎలాంటి హింస చేయకూడదని, కాని దసరా పండగ నాడు కార్మికులందరూ, అమ్మ వారి గుడి కాడ, మేకలు కోసుకునే సాంప్రదాయాలు ఉన్నాయన్నారు.కార్మికులు కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకొనుటకు, దసరా పండుగను అక్టోబర్ మూడో తేదీ కు మార్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫిట్ కమిటీ నాయకులు బానోత్ బాలాజీ,జివి. శ్రీనివాస్ ,థల్ సింగ్, కనకరాజు, హథీరామ్, వినయ్, ఇబ్రహీం, శ్యామ్ సుందర్ ,శ్రీరాములు, రామకృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

- తంగేడుతో ముస్తాబు..
- అంగరంగ వైభవంగా ద బతుకమ్మ ఏర్పాట్లు
-ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభం
- సద్దుల బతుకమ్మతో ముగింపు
- సద్దుల బతుకమ్మల కార్యక్రమాని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** బతుకమ్మ వేడుకల్లో చివరి రోజున 'సద్దుల బతుకమ్మ' లేదా 'పెద్ద బతుకమ్మ'గా గౌరమ్మను ఆరాధిస్తారు. ఈ ఏడాది ఆశ్వయుజ శుద్ధ అష్టమి (దుర్గాష్టమి) తిథి సోమ, మంగళవారాల్లో ఉండడడంతో కొన్ని ప్రాంతాల్లో సోమవారం సద్దుల బతుకమ్మను నిర్వహించారు. ఈ సద్దుల బతుకమ్మ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద పళ్ళెంలో గుమ్మడి ఆకులు, రంగులు అద్దిన గునుగు పూలు, తంగేడు, ఇతర రంగురంగుల పూలతో బతుకమ్మను పేరుస్తారు. సద్దులను నైవేద్యం పెట్టి, పూజలు చేస్తారు. అనంతరం రాత్రి వరకూ ఆటపాటలతో అమ్మవారిని కొలిచి, బతుకమ్మలను నిమజ్జనం చేస్తారు. పూలపండుగతో టేకులపల్లి కళకళలాడుతోంది. మండలంలో ఎక్కడ విన్న బతుకమ్మ పాటలే. తీరొక్క పువ్వులతో పేర్చే బతుకమ్మ సంబురాలతో మండలంలో సందడి నెలకొంది. తొమ్మిది రోజులు జరిగే బతుకమ్మ పండుగలో రోజుకో ప్రత్యేకత ఉంటుంది. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మ గా నిలిచే బతకమ్మ పండుగలో చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ నేడు. చివరిరోజు సద్దుల బతుకమ్మ... సందడి అంతా ఆ రోజే కనిపిస్తుంది. ఊరూవాడలు పూలవనాలుగా మారాయి. వాడవాడలా పూలపండుగ సంబరాలు జరుగుతున్నాయి. పెత్రామాస నుంచి దుర్గాష్టమి వరకు తీరొక్క పూలతో బతుకమ్మను పేరుస్తూ.. మహిళలు ఆడుతారు. బతుకమ్మ వేడుకల్లో ప్రతి రోజూ.. ఓ ప్రత్యేకత. రోజుకో ప్రత్యేకమైన నైవేద్యాన్ని గౌరమ్మ తల్లికి సమర్పిస్తారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మ అంటే.. ఇక ఆ సందడే వేరు. బతుకమ్మ పండుగలో భాగంగా చివరి రోజైన సద్దుల బతుకమ్మతో పండుగ ముగియనుంది. 9వ రోజు సద్దుల బతుకమ్మను నిర్వహించే మహిళలు 9 అంతరాలుగా బతుకమ్మను పేర్చనున్నారు. తంగేడు, గునుగు, కట్ల, బంతి, చామంతి, సీతజడలు వంటి పూలతో రోడ్లు పూలవనంలా మారాయి. సద్దుల బతుకమ్మకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఏర్పాట్లను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళా మణులు ఆనందోత్సవాలతో బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో కోయగూడెం మాజీ సర్పంచ్ కోరం ఉమా,ఇస్లావత్ రెడ్డి నాయక్, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్, గుడి పూడి సత్యనారాయణ గ్రామ పెద్దలు గ్రామస్తులు, మహిళా మణులు పాల్గొన్నారు.

# స్థానిక జడ్పిటిసి, ఎంపిటిసి రిజర్వేషన్లలో షెడ్యూల్ కులాలకు అన్యాయం

– మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్రాజ్



భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్ )– స్థానిక జడ్పిటిసి, ఎంపిటిసి రిజర్వేషన్ ప్రక్రియలో బిసిల రిజర్వేషన్ల విషయంలో 2024లో చేపట్టిన కుల గణన ఆధారంగా 42% రిజర్వేషన్ ఇస్తే, ఎస్సీలకు మాత్రం 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్ కేటాయించడం దుర్మార్గమని మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్రాజ్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఎస్సీలకు ఉన్న 15% రిజర్వేషన్ ప్రకటించిన స్థానిక రిజర్వేషన్లలో కనబడలేదన్నారు. ఏ ప్రాతిపదికన కేటాయించారో చెప్పాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం ఒకరికి ఒకలా, మరొకరికి ఇంకోలా ఉండదని అందరికీ సమానమే అని, కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటమి భయంతో ఇటువంటి కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. ప్రజలందరూ గమనిస్తున్నారని, ఇకనైనా షెడ్యూల్ కులాల విషయంలో ప్రభుత్వం ఆలోచన చేయాలని లేనిపక్షంలో స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

## మాజీ ఎంపీపీ దుర్గారాశి దంపతులను సత్కరించిన ఆలయ కమిటీ



చుంచుపల్లి, సూర్య (మేజర్న్యూస్) – మండలంలోని బాబు క్యాంప్ గ్రామపంచాయతీలో పరిధిలో నెలకొన్న కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చుంచుపల్లి మాజీ ఎంపీపీ దుర్గ రాశి లక్ష్మీ వెంకన్న దంపతులను ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దుర్గరాశి వెంకన్న మాట్లాడుతూ ప్రతి ఏటా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరి పై ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా వెంకన్న దంపతులు కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా ఏకాంత ప్రార్ధన వేడుకలు



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని పెద్దూరు జీసస్ ప్రేర్ మందిరం చర్చి పాస్టర్ డేవిడ్ రాజు ఆధ్వర్యంలో సోమవారం సంఘ సభ్యులు అందరూ కలిసి కుటుంబ కూడికగా ఏకాంత ప్రార్ధన ఘనంగా జరుపుకున్నారు. ఏకాంత ప్రార్ధనకు ముఖ్యఅతిథిగా గుండాల వ్యవస్థాపకులు పాస్టర్ జయరాజు హాజరై సంగస్తులకు దేవుని మాటలను, నిత్యజీవితంలో, మంచిగా నిజాయితీగా ఉండాలని, వాక్య భాగంగా చెప్పారు. ఏసుప్రభు చేసిన బోధనలకు జీవితానికి ఆదర్శవంతంగా జీవించడం గర్వించదగిన విషయమన్నారు. సంఘ సభ్యులు క్రైస్తవ విశ్వాసులు కలిసి దేవుని ఆరాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఆంధ్రయ, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుడిని పరామర్శించిన ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)– మున్సిపాలిటీ పరిధిలోని 29 వ డివిజన్ న్యూ గొల్లగూడెం ఏరియాలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సోమవారం పర్యటించారు. దీనిలో భాగంగా గత 8 ఏళ్ల క్రితం ఆక్సిడెంట్ వల్ల పక్షవాతానికి గురి అయిన ప్రభుత్వ ఉపాధ్యాయులు జరుపుల రాంచందర్ని పరామర్శించారు. ఈ క్రమంలో ఆక్సిడెంట్ అయినప్పటి నుండీ మంచానికి పరిమితమైన పరామర్శించి ఏ సహకారం తమకు అందట్లేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఏమ్మెల్యే స్పందించి ఫోన్లో ఉన్నత అధికారులతో మాట్లాడి అతనికి వారి కుటుంబానికి నష్ట పరిహారం ప్రభుత్వ సహకారం అందించాలని డిమాండ్ చేసారు. ఈ పర్యటనలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబిర్ పాషా, సీపీఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, మాజీ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్ రావు, పట్టణ నాయుకులు దుర్గా ,అర్జున్ రావు,చలిగంటి శ్రీను ,అబ్దుల్లా, అక్బర్ మహిళా నాయకులు కైసర్ గ్రామ పెద్దలు షరీఫ్ బాబా ,జానిమియా,రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఎన్నికల కోడ్ అమలు- ఎంపీడీవో రవీంద్రారెడ్డి..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ వారి ఆదేశాలు మేరకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినట్లు నేటి నుండి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నట్లు మండల అభివృద్ధి అధికారి రవీంద్రారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ ఎన్నికల నిర్వహణతో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సంబంధం ఉన్న అన్ని రకాల పోస్టింగులపై పూర్తిగా నిషేదించబడినట్లు ఆయన తెలిపారు ఈ క్రమంలోనే లౌడ్ స్పీకర్లు వాడడం,బహిరంగ సమావేశాలు నిర్వహించడం, లాంటి పలు నిబంధనలను ఎన్నికల కమిషన్ తెలియజేయడం జరిగిందన్నారు. ఈ దిశలోనే ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాజకీయ పార్టీల నాయకులు నిబంధనలను పాటించాలని ఆయన కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో పేదల కల సాకారమైంది

– యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిడుగు రాఘవ



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)– మండలంలోని కాకర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుని భూమి పూజ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిడుగు రాఘవ పాల్గొన్నారు. గ్రామానికి చెందిన మిరియాల నాగరాజు జ్యోతి దంపతులు మంజూరైన ఇందిరమ్మ ఇంటికి రాఘవ శంకుస్థాపన చేసారు. అనంతరం రాఘవ మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలొ వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని రాఘవ తెలిపారు. ఈ కార్యక్రమంలో చేరుకుమల్లి నవీన్ కుమార్, పాతర్లపాటి వెంకయ్య, సోబ్బన్ని లాలయ్య, మిర్యాల యర్రబాబు, కొండే గోపాలరావు, కంచిపోగు రాజశేఖర్, చెంగల నాగేష్, కృష్ణారావు, రామ్మూర్తి, పోతురాజు అనిల్, మిర్యాల గోపీచంద్, చెంగల ఠాగూర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీల కారణంగా ధ్వజమైన రహదారులను వెంటనే నిర్మించాలి

-సిపిఎం పార్టీ డిమాండ్ తో చేపట్టిన పాదయాత్ర.
-దుమ్ముగూడెం నుండి భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ముగించిన ప్రజాపాదయాత్ర
-పార్టీలకతీతంగా సంఘీభావం తెలియజేసిన ప్రజలు
-నూతన రోడ్డును నిర్మించే వరకు పోరాటం ఆగదు ...సిపిఎం






భద్రాచలంఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)-ఏజెన్సీ సంపద పై కన్నువేసిన బడాబాబులు లారీల ద్వారా మైదాన ప్రాంతాలకు ఇసుక తరలిస్తూ ఏజెన్సీ సంపదతో కోట్లాది రూపాయలు కూడబెట్టుకున్నారు. కానీ ఏజెన్సీ అభివృద్ధి కోసం పాలక ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని సిపిఎం విమర్శించింది. చర్ల నుండి వాజేడు వరకు దెబ్బతిన్న జాతీయ రహదారులు తిరిగి వెంటనే నిర్మాణం చేపట్టాలనే డిమాండ్తో సిపిఎం పార్టీ నేతృత్వంలో దుమ్ము గూడెం మండలం కేంద్రం నుండి చేపట్టిన ప్రజాపాదయాత్రకు టిఆర్ఎస్ పార్టీ సంఘీభావం తెలుపగా ప్రజల భాగస్వామితో పార్టీలకు అతీతంగా భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ప్రజా యాత్ర కొనసాగింది. అనంతరం సిపిఎం నాయకులు మాట్లాడారు. ప్రజలు ప్రయాణించాలంటే నరకయాతనంగా ఉందని, ప్రధాన రహదారులు ఇసుక లారీల కారణంగా అస్తవ్యస్తముగా మారాయని వెంటనే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యం జిల్లా పాలనపై ప్రజల్లో వ్యతిరేకత కనిపిస్తున్న నేపథ్యంలో ప్రజల పక్షాన పాదయాత్ర చేపట్టామని తెలిపారు. పట్టణాల నుండి ఏజెన్సీ మారుమూల గ్రామాల్లో సైతం ప్రజలకు సౌకర్యాలు కల్పించి అభివృద్ధి పథం లో ముందుకు నడిపించవలసిన ప్రభుత్వాలు అభివృద్ధి మరసి ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రస్తుతం ఉన్న సౌకర్యాలను సైతం దూరం చేసి చీకట్లోకి నెట్టి వేస్తున్నాయని ధ్వజమెత్తారు. ఇది ఇలా ఉండగా గోదావరి వరదల కారణంగా ప్రతి ఏటా లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపకపోగా మారుమూల గ్రామాల్లో రోడ్లు సౌకర్యం సరిగా లేకపోవడం పాలకులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రహదారుల నిర్మాణముతో పాటు ఏజెన్సీగ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో సమస్యలను చక్క పెట్టకపోగా ఉన్న సౌకర్యాలను కూడా ఒక్కొక్కటిగా దూరం చేస్తున్నారని మండిపడ్డారు. భద్రాచలం నుండి వాజేడు వరకు గత మూడేళ్ల క్రితమే ఇసుక లారీల కారణంగా రహదారులు పూర్తిగా ధ్వజమైపోయ్యాయి.. కానీ నిర్మాణం చేపట్టడంలో గుత్తేదారులు అధికారులు పాలకులు, ప్రభుత్వం కూడా నిమ్మకు నీరెత్తినట్లుగా అధికారుల తీరు స్పష్టంగా కనిపిస్తుందని వాపోయారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి అభివృద్ధి ఆమడ దూరంలో ఉందంటే ప్రజల పట్ల వాళ్లకు ఉన్న ప్రేమ ఏంటో అర్థం అవుతుందన్నారు. అధికారుల నిర్లక్ష్యంపై శివాట్లు పెట్టవలసిన పాలకులు మౌనంగా ఉండిపోయారు. భద్రాచలం పట్టణం ఏజెన్సీ గ్రామాల్లో సైతం అభివృద్ధి అందని ద్రాక్ష అయిందన్నారు. ఇదిలా ఉండగా భద్రాచలం నుండి వాజేడు వరకు ఉన్న జాతీయ రహదారి పై ఇసుక లారీలు నడపడంతో ప్రజలకు ప్రయాణం నరకయాతనగా మారిందని అంతేకాకుండా ప్రజల ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారుల పై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి రోడ్డుపై ప్రయాణం చేయాలంటేనే గమ్యానికి చేరేవరకు గ్యారెంటీ లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే ఇసుక లారీలు కారణంగా పాడైపోయిన రహదారులను వెంటనే నిర్మించి ప్రజలకు సౌకర్యం కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు ఎలమంచి రవికుమార్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంపీ నర్సారెడ్డి, కారం పుల్లయ్య, భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, రేపాకుల శ్రీనివాస్, బండారు శరత్, బద్రాచలం మండల కమిటీ దుమ్మగూడెం మండల కమిటీ పార్టీ నాయకులు తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటినా బతుకమ్మ వేడుకలు



కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-తెలంగాణ లో దసరా పండగ అంటేనే బతుకమ్మల పండగ అని ప్రకృతితో మమేకమైన ఈ బతుకమ్మ తెలంగాణ సాంస్కృతికి సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేస్తుంది. ఈ పండగ అంటే తెలంగాణ ప్రజలు ఎంతో ఆనందోత్సవాలతో ఊరువాడ పల్లె పట్టణ ప్రాంతాలు కుల మత వర్గ వృత్తి ప్రాంతీయ సాంప్రదాయాలకు అతీతంగా అందరూ ఐక్యమత్యంతో బంధువులు అక్కలు, బావలు ఇంటి ఆడబిడ్డలు ఎంతో ఆప్యాయంగా జరుపుకునే పండగ సందడి బతుకమ్మ సందడి మండల కేంద్రంలో ప్రతి గ్రామంలో ఆడబిడ్డలు ఒక్క పొద్దులతో రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మని తయారుచేసి ఎంగిలి పూలతో మొదలైన బతుకమ్మ దసరా పండగ దుర్గాష్టమి నాడు తొమ్మిది రోజులు ఆడబిడ్డలు ప్రకృతి ఒడిలో మమేకమై పూలను పూజించుకుంటూ బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆటలాడుతూ పాటలు పాడుతూ కుటుంబంలో ఉన్న ఆడబిడ్డలు చిన్న పెద్ద తేడా లేకుండామొత్తం పాల్గొని ఈ వేడుకలు ఘనంగా జరుపుకుంటారు. తిరోక్కపూలతో రంగురంగులతో బతుకమ్మని పేర్చి ఎంతో ఆనందోత్సవాలతో జరుపుకునే ఆడబిడ్డల పండగ ఆటల నృత్యాలతో పాటలతో ఆడుతూ చివరి దశకు ఆడబిడ్డలు వాయినాలు ఇచ్చి పుచ్చుకొని ప్రసాదాలు పంచి బతుకమ్మలను వాగులో నిమగ్నం చేసి ముగిస్తారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. వేకువ జాము నుండే పూల సేకరణకు చిన్నా పెద్ద తేడా లేకుండా వెళ్లి తంగేడు, గునుగు తదితర పూలను సేకరించి మహిళలు బతుకమ్మలను పేర్చుటలో పోటీపడ్డారు. మండల కేంద్రానికి చెందిన తిరుక్కోళూరు రామయ్య ( పట్వారి రామయ్య) జ్ఞాపకార్థం వారి కుమారులు తిరుక్కోళూరు వెంకటేశ్వర్లు హరిప్రియ దంపతులు పెద్దగా ఆకర్షణీయంగా పేర్చిన బతుకమ్మలను గుర్తించి ప్రథమ బహుమతిగా రూ 3000, ద్వితీయ బహుమతిగా రూ 2000, తృతీయ బహుమతిగా రూ 1500, నాలుగవ బహుమతిగా రూ 1000 అందజేశారు. అనంతరం మహిళలు ఉత్సాహంగా బతుకమ్మలను రాత్రి 12 గంటల వరకు ఆడి తమను పిల్లాపాపలతో, పాడిపంటలతో, అష్టశ్వర్యాలతో చల్లగా చూడమని గౌరమ్మను ప్రార్థించారు. అనంతరం సమీపంలోని చెరువులలో వాగులలో హారతులు ఇచ్చి బతుకమ్మలను వదిలారు.



# సింగరేణి ప్రధాన ఆసుపత్రి లో సింగరేణి సఫాయి కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం





కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-కొత్తగూడెం ఏరియా లలో పనిచేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్టు సఫాయి కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ ఏరియాలోని సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో సోమవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్. కిరణ్ రాజ్ కుమార్ మాట్లాడారు. భారత ప్రభుత్వ గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అండ్ జల శక్తి మంత్రిత్వ శాఖ, మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశాల, ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్. బలరామ్ డైరెక్టర్ పా గౌతం పోట్రు సూచనల మేరకు సెప్టెంబర్ 17 వ తారీఖు నుండి అక్టోబర్ 02 వ తేదీ వరకు సింగరేణి వ్యాప్తముగా నిర్వహించే స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగముగా "సఫాయి సురక్ష శివిర్స్"అనే నినాధంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అదేవిధంగా మంగళవారం కూడా ఈ ప్రత్యేక వైద్య శిబిరం కొనసాగుతుందని తెలిపారు. కావున కార్పొరేట్,కొత్తగూడెం ఏరియా పనిచేసే రెగ్యులర్, కాంట్రాక్టు సఫాయి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, వైద్య పరీక్షలకు వచ్చే వారు రక్త పరీక్షల కొరకు ఉదయం 8 .00 గంటల లోపు రావాలని తెలిపారు.

# నిర్వహణలోపం వల్లే బస్టాండులో అసౌకర్యాలు

-ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యం వీడాలి
-సిబ్బందిని వేధించడం మాని సౌకర్యాలకల్పనపై దృష్టిపెట్టండి
-నూతన బస్టాండ్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాము
-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
-కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండును ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే





కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- అధికారుల నిర్లక్ష్యం, నిర్వహణలోపంవల్లే ఆర్టీసీ బస్టాండు అసౌకర్యాలకు నిలయంగా మారిందని, అధికారులు తీరు మార్చుకొని సౌకర్యాల మెరుగుపై దృష్టి సారించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండును అయన ఆకస్మికంగా సందర్శించారు. అసౌకర్యాలపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండుకు నిత్యం వేలాదిమంది ప్రయాణికులు వాచిపోతుంటారని, త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణ లోపం, ఆవరణ పారిశుధ్య లోపం స్పంష్టంగా కనిపిస్తోందని దీన్ని సరిచేయాల్సిన అధికారులు నిర్లక్షయంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సిబ్బందిని వేదించడంపైనే దృష్టి సారిస్తున్న విషయం తనదృష్టికి వచ్చిందని, దీన్ని సరిచేసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు అందితే చర్యలకు సిఫారసు చేతనాని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. బస్టాండు నూతన భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి నిధులకోసం ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని, త్వరలో నిధులు మంజూరవుతాయని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కందుల భాస్కర్, ఆర్టీసీ అధికారులు ఉన్నారు.

# అంబరాన్నంటిన...సద్దుల బతుకమ్మ సంబురం

-ఆట..పాటలతో అబ్బురపరచిన ఆడపడుచులు
-బతుకమ్మ పాటలతో దద్దరిల్లిన..పల్లెలు
-ఏడాదికోసారి చందమామ..నువ్వొచ్చి పోవమ్మ చందమామ







మణుగూరు ఆర్సి,సూర్య(మేజర్న్యూస్)- తెలంగాణలోనే అత్యంత పెద్ద పూల పండుగ సద్దుల బతుకమ్మ మణుగూరులో సందడిగా జరిగింది. ఎక్కడెక్కడో ఉన్న ఆడపడుచులంతా అత్తవారింటి నుండి పుట్టింటికి చేరుకుని తొమ్మిది రోజులు ఎంతో ఆనందంగా పండుగను జరుపుకున్నారు.గౌరీదేవిని స్తుతిస్తూ, రంగు రంగుల పూలతో అలంకరించిన పెద్ద పెద్ద బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేసారు. ఏడాదికోసారి చందమామ నువ్వొచ్చి పోవమ్మ చందమామ అంటూ బతుకమ్మకు వీడ్కోలు పలికారు.పట్టణంలోని భగత్ సింగ్ నగర్,ఆదర్శ నగర్,పీవీ కాలనీ, సమితి సింగారం,సాంబాయిగూడెం,రామానుజవరం అనేక గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబురం అంబరాన్ని తాకింది. తొమ్మిది రోజుల పాటు ఆడపడుచులు ఎంతో ఘనంగా బతుకమ్మ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. చివరి రోజైన సద్దుల బతుకమ్మ సందర్భంగా పల్లెలు ఎక్కడ చూసినా.. బతుకమ్మ ఆట పాటలతో మారుమ్రోగాయి. తెలంగాణలో జరిగే అత్యంత పెద్ద పండుగ బతుకమ్మ పండుగ. అందరికంటే ఎత్తైన బతుకమ్మను తీర్చిదిద్ది గౌరమ్మను పూజించి వివిధ రకాల నైవేద్యాలు సమర్పించి ఆడపడుచులంతా ఒకచోటకు చేరి భక్తి శ్రద్ధలతో ఆటపాటలతో బతుకమ్మ ను ఆనందంగా సాగనంపారు.

## సద్దుల బతుకమ్మ వేడుకలు

-సద్దుల బతుకమ్మతో చిన్నారులు





ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్)-ఆళ్లపల్లి మండల వ్యాప్తంగా మర్కోడు, జిన్నెలగూడెం పలు గ్రామాలలో తెలంగాణ సాంప్రదాయం ప్రకారం అతి పెద్ద పండుగ దసరా పండుగను పురస్కరించుకొని ఎంగిలిపూల బతుకమ్మ మొదలుకొని తొమ్మిది రోజులు పాటు బతుకమ్మ ఆడపడుచులు ఆడిపాడి సోమవారం సద్దుల బతుకమ్మ సంబురాలను అంబరాన్నంటిగా నిర్వహించారు. తొలుత చిన్నారులు, తిరొక్క పూలను సేకరించి బతుకమ్మలను ఆడపడుచులు అందంగా పేర్చి ఒకేసి,పువ్వేసి చందమామ అంటూ ఆటపాటలతో.. డిజె సౌండ్ సిస్టంతో నృత్యాలు వేస్తూ ఘనంగా వేడుకలు నిర్వహించి తెల్లవారుజామున గంగమ్మ నదిలో నిమజ్జనం చేశారు.

## మహా సరస్వతీ రూపంలో భక్తులకు దర్శమించిన నాచారం జగదాంబ అమ్మవారు..




దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )- మండల పరిధిలోని నాచారం గ్రామంలో గత ఆరు రోజులుగా జరుగుతున్న దసరా ఉత్సవాలలో భాగంగా భక్తులచే పూజలు అందుకుంటున్న జగదాంబ అమ్మవారు సోమవారం సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు ఈ క్రమంలోనే సరస్వతి దేవి అవతారంలో ఉన్న అమ్మవారి కి గ్రామంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి ఉన్నతమైన చదువులలో రాణించాలని అమ్మవారికి ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇల్లందులో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

- మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఇల్లందులపాడు చెరువులో బతుకమ్మల నిమజ్జనం
- బతుకమ్మ పాటలతో మార్మోగిన ఇల్లందు పట్టణం
- పలుచోట్ల ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆటపాట
- సింగరేణి ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ హై స్కూల్ గ్రౌండ్ లో బతుకమ్మల నిమజ్జనం







ఇల్లందు, ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–సద్దుల బతుకమ్మ వేడుకలను ఇల్లందు పట్టణ మహిళలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఇల్లందులపాడు చెరువు కట్ట వద్ద నిర్వహించిన బతుకమ్మ ఘాట్ లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. సాంప్రదాయ రీతిలో పట్టణ మహిళలు నూతన వస్త్రాలు ఆభరణాలు ధరించి ఆటపాటలతో పోరెత్తించారు. పట్టణంలోని అంబజార్, జగదంబ సెంటర్, నెంబర్ టు బస్తి స్టేషన్ బస్తి, గోవింద్ సెంటర్, పాత ఇల్లందులపాడు, కరెంట్ ఆఫీస్ సెంటర్, ఆర్ అండ్ ఆర్ కాలనీ, 24 ఇంక్లైన్ తదితర ప్రాంతాల్లో అధిక సంఖ్యలో మహిళలు బతుకమ్మ వేడుకల్లో పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మల నిమజ్జనం అంతనం తాము తీసుకొచ్చిన ప్రసాదాలను ఒకరికోకరు పంచుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి చంద్రబాను ఆధ్వర్యంలో సీఐ టి సురేష్, షీ టీం ఎస్సై హసీనా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

**-సింగరేణి ఆధ్వర్యంలో**

సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా వారి ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ హై స్కూల్ బ్లాక్ డైమండ్ గ్రౌండ్ నందు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఏరియా జనరల్ మేనేజర్ వి కృష్ణయ్య, సేవాసమితి అధ్యక్షురాలు వి. రమ లు జ్యోతి ప్రజ్వలన తో బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మిక కుటుంబాలతో పాటు పట్టణ మహిళలు పెద్ద ఎత్తున రంగురంగుల పూలతో ఇంటి వద్ద పేర్చిన బతుకమ్మలను గ్రౌండ్ కు తీసుకువచ్చి ఆటపాటలతో హోరెత్తించారు. అనంతరం సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మల పోటీలలో ప్రధమ, ద్వితీయ, ద్వితీయ, కన్సోలేంట్ బహుమతులను మహిళలకు అందజేశారు. అనంతరం గ్రౌండ్లో ఏర్పాటుచేసిన నీటి కులనులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

# కాపు కృష్ణ ఫైర్ వర్క్స్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు





కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్) పట్టణపరిధిలోని రామవరం సింగరేణి బిల్డింగ్ ఆఫీస్ ఎదురుగా గల గ్రౌండులో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, కాపుకృష్ణ ఫైర్వర్క్స్ వారి ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం ఆడపడుచులందరూ కూడా బతుకమ్మలు తీసుకొని వచ్చి బహుమతులు గెల్చుకున్నారు. మొదటగా బతుకమ్మలు తీసుకువచ్చిన ముగ్గురు మహిళలకు ఒకటి రెండు మూడు బహుమతులు ఇవ్వడం జరిగింది, అలాగే మంచిగా బతుకమ్మలు పేర్చిన మహిళలకు ఒకటి రెండు మూడు పట్టుచీర బహుమతులు ఇవ్వడం జరిగింది మంచిగా బతుకమ్మ పాటలు పాడిన మహిళలకు ఒకటి రెండు మూడు బహుమతులు అదేవిధంగా 10 కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగింది. డాన్సులు వేస్తూ పాటలు పాడిన వారికి సీనియర్స్ కు మొదటి రెండు మూడు బహుమతులు, జూనియర్స్ కు మొదటి రెండు మూడు బహుమతులు ఇవ్వడం జరిగింది. బతుకమ్మలు తీసు కొన్నివచ్చిన వారికి 100 మందికి బహుమతులు ఇవ్వడం జరిగింది. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, కాపుకృష్ణ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి( తెలంగాణ కార్మిక సంఘం) చేతుల మీదిగా ఇవ్వడం జరిగింది. వ మొదటి బహుమతి ఆపాల లక్ష్మి, రెండవ బహుమతి పిడుగు సత్యవతి, మూడవ బహుమతి వెంపటి రమాదేవి అందుకున్నారు . ఈ బతుకమ్మ ఉత్సవాలలో బిఆర్ఎస్ నాయకులు తోగార రాజశేఖర్ ,రామిళ్ల మధు,జినీత్, నవనీత్, పెంట్రాజు, సబ్బని శ్రీనివాస్, వెంపటి రవికుమార్, షణ్ముఖ, ప్రకాష్, పవన్,వినీత్,రోషన్, సోహల్, ఉపేంద్ర, సుమ, ఈశ్వరి, కళ్యాణి, శిరీష, పట్టణ ఆడపడుచులు పాల్గొన్నారు.

## తోటి స్నేహితునికి మిత్రుల ఆర్థిక చేయూత



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)– ఇల్లందు పట్టణం స్థానిక కొత్త బస్టాండ్ ఏరియాకు చెందిన సాగర్ తల్లిదండ్రులతో పాటు ఒకకాలును కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. పట్టణంలోని హోటల్లో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఇతను కొద్దిరోజుల క్రితం విజయవాడ హోటల్లో పని నిమిత్తము రైలు ప్రయాణం చేస్తుండగా అనుకోకుండా రైలుకింద పడిపోగా తన ఒకకాలును కోల్పోయాడు. ఈ నేపథ్యంలో సాగర్ కు జరిగిన ప్రమాదం గురించి తెలుసుకున్న పట్టణంలో స్థానిక జేబీఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యాభ్యాసం చేసిన తన చిన్ననాటి స్నేహితులు తమకు తెలిసిన వెంటనే మిత్రులందరినీ కలిసి తమవంతుగా రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సాగర్ స్నేహితులు కడారి వెంకటేష్, వేణు, రాజేష్ , ఉపేందర్, యాసియా, కిషోర్, గడ్డం దిలీప్, మధు, రవీందర్ ఆర్థిక సాయం అందించడంలో తోడ్పడ్డారు. ఈ కార్యక్రమంలో కడారి వెంకటేష్, ఉపేందర్, యాహియా, గడ్డం శ్రీకాంత్, చిటికెల క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## "విజేతలుగా" భద్రాద్రి జిల్లా కబడ్డీ "బాలికల జట్టు"

**-ట్రోఫీ కైవసం చేసుకున్న జిల్లా బాలికల జట్టు**

**-అభినందించిన కబడ్డీ జిల్లా అధ్యక్షులు ఆదినారాయణ, చైర్మన్ చీకటి కార్తీక్**



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిజాంబాద్ లో25వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరిగిన 35వ అంతర్ జిల్లాల సబ్ జూనియర్ బాలబాలిక కబడ్డీ పోటీలో పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాలికల కబడ్డీ జట్టు ప్రథమ స్థానం సాధించి, విజేతలుగా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకున్నారని, భద్రాద్రి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే.స్వాతిముత్యం తెలియజేశారు. ఈ పోటీలో భాగంగా కబడ్డీ జిల్లా జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సెమీఫైనల్ కి దూసుకుపోయి సెమీఫైనల్ లో రంగారెడ్డి పై 40 పాయింట్లు సాధించి సునయాస విజయంతో ఫైనల్లో ప్రవేశించి, ఫైనల్ లో నల్గొండ జిల్లాపై 48 పాయింట్లు సాధించి, కబడ్డీ ఛాంపియన్స్ గా నిలిచారు. విజేతల ను కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జారే ఆదినారాయణ, జిల్లా చైర్మన్ చీకటి కార్తీక్ అభినందనలు తెలియజేశారు. ఈ టోర్నమెంట్ కు జిల్లా కోశాధికారి కూరాకుల నరేష్, సి హెచ్ రాంబాబు కోచ్ గా వ్యవహరించారు.

## పాల్వంచ టెన్నిస్ గ్రౌండ్‌ను సందర్శించిన ఎంపీ

పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)–పాల్వంచ పెద్దమ్మతల్లి గుడి పర్యటనలో భాగంగా ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి పాల్వంచ శ్రీనివాస్ కాలనీ మినీ స్టేడియం టెన్నిస్ గ్రౌండ్‌ను సందర్శించారు. గ్రౌండ్‌లో సదుపాయాల గురుంచి, అథ్లెటిక్ ట్రాక్, డ్రైనేజీ, ఎంట్రన్స్ రోడ్, గేట్, ట్రెక్కింగ్ గురుంచి జిల్లా టెన్నిస్, ఒలంపిక్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి ఎంపీకి వివరించారు. వివిధ క్రీడలకు సంబంధించి సౌకర్యాలు, సదుపాయాలు కోరగా ఎంపీ రాంసహాయం రఘురామిరెడ్డి ఎన్నికల అనంతరం వీటిపై చర్చిద్దామని అన్నారు. ఎంపీ రామసాయం రఘు రామిరెడ్డిని ఏటీపీ అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గంగిరెడ్డి యుగంధర్ రెడ్డి, వై.వెంకటేశ్వర్లు, అన్నం వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ ఫెడరల్ కొత్వాల శ్రీనివాసరావు, కృష్ణారావు, పట్టణ యూత్ కాంగ్రెస్ మహేష్, కాపర్తివెంకటాచారి, మసూద్, కిషోర్, వంశీ, మనోజ్, పిల్లలు పాల్గొన్నారు.



# మొదలైన స్థానిక ఎన్నికల హడావుడి

### గెలుపు గుర్రాల కోసం ప్రధాన పార్టీల కసరత్తు

### ఎంపీటీసి స్థానాల ఓటర్ల జాబితా వివరాలు.



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** ఎప్పుడు ఎప్పుడాని ఎదురు చూస్తున్న సమయం రానే వచ్చింది. స్థానిక సంస్థలు జడ్పిటిసి, ఎంపీటీసీ, పంచాయతీ సర్పంచ్ల కాలం సంవత్సరకాలం దాటినా వివిధ కారణాలతో ఎన్నికలు వాయిదా పడుతూ వస్తున్నాయి. నాటి నుండి స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు ప్రభుత్వం రిజర్వేషన్ల జీవో విడుదల చేసి రిజర్వేషన్ ప్రక్రియను ప్రకటించింది. ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ని విడుదల చేసింది. పెనుబల్లి మండలంలో ఎన్నికల హడావుడి మొదలైంది. పెనుబల్లి మండలంలో ఎంపీపీ స్థానం ఎస్టి, జడ్పిటిసి స్థానాన్ని బీసీ మహిళకు కేటాయించారు. పెనుబల్లి మండలంలో 33 గ్రామపంచాయతీలు, ఒక జడ్పిటిసి, 15 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. మండలంలో మొత్తంగా 43,873 ఓట్లు ఉన్నాయి. అందులో పురుషుల 21,342 ఓట్లు, మహిళా ఓట్లు 22,531 ఓట్లు ఉన్నాయి.

**15 ఎంపీటీసీల స్థానాలలో ఓటర్ల జాబితా**

15 ఎంపీటీసీ స్థానాలకి ఎంపీపీ స్థానాన్ని ఎస్ టి కి కేటాయించారు. గెలుపు గుర్రాల కోసం ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటికే వేటను ప్రారంభించాయి.

మండలంలో ఎంపీటీసీల ఓటర్ల జాబితా వివరాలు ఇలా ఉన్నాయి.

**తాళ్లపెంట స్థానంలో...**

మొత్తం 3000 ఓట్లు ఉన్నాయి. అందులో ఎస్సీ 759, ఎస్ టి 1052, బిసి 672, ఇతరులు 517 ఓట్లు ఉన్నాయి. పురుషుల ఓట్లు 1456 మహిళా ఓట్లు 1544 ఉన్నాయి.

**లింగగూడెం స్థానంలో...**

మొత్తం 2054 ఓట్లు ఉన్నాయి. ఎస్సీ 573, ఎస్టి 708, బీసీలు 444, ఇతరులు 329, ఇందులో పురుషుల ఓట్లు 1002, మహిళా 1052 ఓట్లుగా ఉన్నాయి.

గౌరారం స్థానానంలో.... మొత్తం 2410 ఓట్లకు కాను ఎస్సీ 431, ఎస్టీ 365, బీసీలు1460, ఇతరులు 154 ఓట్లు ఉన్నాయి. ఇందులో పురుషులు 1153, మహిళలు 1257 ఓట్లు ఉన్నాయి.

**ఏరుగట్ల స్థానంలో...**

మొత్తం 1472 ఓట్లకు గాను ఎస్సీ 232, ఎస్టి 459, బీసీలు 655, ఇతరులు 126 ఓట్లు ఉన్నాయి. ఇందులో పురుషులు 723, మహిళ ఓట్లు 749 గా ఉన్నాయి.

**లంకపల్లి స్థానంలో...**

మొత్తం 3217 ఓట్లకు గాను ఎస్సీ 741, ఎస్ టి 438, బీసీలు 1526, ఇతరులు 512 ఓట్లుగా ఉన్నాయి. ఇందులో పురుషుల ఓట్లు 1543, మహిళా ఓట్లు 1674 గా ఉన్నాయి.

**మండాలపాడు స్థానంలో...**

మొత్తం 2630 ఓట్లు ఉన్నాయి. ఇందులో ఎస్సీ 726, ఎస్ టి 229, బీసీలు 1260, ఇతరులు 415 ఓట్లు ఉన్నాయి. ఇందులో పురుషులు 1292, మహిళలు 1338 ఓట్లుగా ఉన్నాయి.

**రామచంద్రరావు బంజర్ స్థానంలో....**

మొత్తం ఓట్లు 2361 ఓట్లు ఉన్నాయి. ఎస్సీలు 469, ఎస్టీలు 130, బీసీలు1669, ఇతరులు93 ఓట్లుగా ఉన్నాయి. ఇందులో పురుషులు 1185, మహిళలు 1176 ఓట్లు ఉన్నాయి.

**పెనుబల్లి స్థానంలో...**

మొత్తం 2927 ఓట్లు గాను ఎస్సీ 679, ఎస్టి 219, బీసీలు 1917, ఇతరులు 112 గా ఉన్నాయి. ఇందులో పురుషులు 14 11, మహిళా ఓట్లు 1516 ఉన్నాయి.

**వీఎం బంజర్ స్థానంలో....**

మొత్తం ఓట్లు 3163 ఓట్లు ఉన్నాయి. ఎస్సీ 999, ఎస్టి 567, బీసీలు 931, ఇతరులు 666 ఓట్లుగా ఉన్నాయి. ఇందులో పురుషులు 1534, మహిళా ఓట్లు 1629 గా ఉన్నాయి.

**టేకులపల్లి స్థానంలో...**

3736 మొత్తం ఓట్లు ఉన్నాయి. ఎస్సీ 579, ఎస్టి 1033, బిసిలు 1913, ఇతరులు 211 ఓట్లు ఉన్నారు. ఇందులో పురుషులు 1798, మహిళలు 1938 ఓట్లు ఉన్నాయి.

**కుప్పెన కుంట్ల స్థానంలో...**

మొత్తం ఓట్లు3075 ఓట్లు ఉన్నాయి. ఎస్సీ 874, ఎస్టి 05, బిసి 1593, ఇతరులు 703 ఓట్లలో పురుషులు 1525, మహిళలు 1555 ఓట్లు ఉన్నాయి.

**కారాయిగూడెం స్థానంలో...**

మొత్తం ఓట్లు 3503 ఓట్లు ఉన్నాయి. ఎస్సీ 481, ఎస్టి 812, బిసి 1591, ఇతరులు 619 ఓట్లు ఉన్నాయి. పురుషులు 1694, మహిళలు 1809 ఓటర్లు ఉన్నారు.

**చింతగూడెం స్థానంలో...**

మొత్తం 3908 ఓట్లు ఉన్నాయి. ఎస్సీ 802, ఎస్ టి 08, బీసీలు 17 52, ఇతరులు 13 46, ఓట్లుగా ఉన్నాయి. ఇందులో పురుషులు 1912, మహిళలు 1996 ఓట్లుగా ఉన్నారు.

**గణేష్ పాడు స్థానంలో....**

మొత్తం 3122 ఓట్లు ఉన్నాయి. 937, ఎస్ టి 67, బీసీలు 1838, ఇతరులు 280 ఓట్లు ఉన్నాయి. ఇందులో పురుషులు 1511, మహిళా ఓట్లు 1611, ఓటర్లుగా ఉన్నారు.

**కుండ్రుపాడు స్థానంలో....**

మొత్తం 3295 ఓట్లు ఉన్నాయి. ఎస్సీ ఓట్లు 499, ఎస్ టి ఓట్లు 1170, బీసీల ఓట్లు 1196, ఇతరుల ఓట్లు 430 ఉన్నాయి. ఇందులో పురుషులు ఓట్లు 1608, మహిళా ఓట్లు 1687 ఉన్నారు. 15 ఎంపీటీసీల స్థానాలలో, ఒక జడ్పిటిసి స్థానంలో అభ్యర్థులు అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. గెలుపు ఎవరిని వరిస్తుందో వేసి చూడాల్సిందే... ఎనిమిదో తారీఖున హైకోర్టులో సానుకూల తీర్పుకోసం రాజకీయ పార్టీలో నాయకులు, మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## కోపరేటర్ సబ్ రిజిస్ట్రర్‌గా కొమ్ము కల్పన....

### వీఆర్వో నుంచి గ్రూప్ 2 ఉద్యోగం



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :** మండలంలోని తురక గూడెం గ్రామానికి చెందిన కొమ్ము కల్పన ఆదివారం ప్రకటించిన గ్రూప్ 2 ఫలితాల్లో కో-ఆపరేటివ్ అసిస్టెంట్ సబ్ రిజిస్టర్ ఉద్యోగ సాధించింది. ఇటీవల సిడిపిఓ గా ఉద్యోగ సాధించి ములుగు జిల్లా ఏటూరు నాగారంలో విధులు నిర్వహిస్తున్నారు. గ్రూప్ 2 ఉద్యోగా సాధించడం పట్ల ఆమె మాట్లాడుతూ.. ఈ ఉద్యోగం సాధించడంలో తన భర్త కొమ్ము బాబురావు పాత్ర ఎనలేనిది. ఆయన ప్రోత్సాహంతోనే ఉద్యోగం సాధించాను అని తెలిపారు.. ఎప్పటికప్పుడు నన్ను ప్రోత్సహిస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందించాడు. కొమ్ము కల్పన పదో తరగతి వరకు వైరా సోషల్ రెసిడెన్సి గర్ల్స్ హాస్టల్లో చదివారు. ఇంటర్మీడియట్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలేజీలో పూర్తి చేసింది.. బీటెక్ పూర్తి చేసిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నాలు మొదలుపెట్టింది.. ఎటువంటి శిక్షణ లేకుండానే తొలి ప్రయత్నంలోనే 2014లో వీఆర్వో గా ఉద్యోగ సంపాదించి నేలకొండపల్లి మండలంలో విధులు నిర్వహించింది. ఇటీవల సిడిపిఓగా ఉద్యోగం సాధించి ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలో సిడిపిఓగా విధులు నిర్వహిస్తున్నారు.. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెలువడించిన గ్రూప్ 2 ఫలితాల్లో కొమ్ము కల్పన కో-ఆపరేటివ్ అసిస్టెంట్ సబ్ రిజిస్టర్ ఉద్యోగ సాధించింది.. ఆమె మాట్లాడుతూ.. పేద ప్రజలకు సేవ చెయ్యాలనేదే నా తపన.. పేదల కోసమే నిరంతరం పనిచేస్తాని. నాకు వెన్నంటే ఉన్న నా కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## నిత్య స్మరణీయుడు జాషువా

### ప్రముఖ సాహితీవేత్త గన్నమరాజు గిరిజ మనోహరరాజు

### ఆచార్య బన్న ఐలయ్యకు 'మనకాలపు జాషువా' సాహిత్య పురస్కారం ప్రదానం



**ఖమ్మం , సూర్య (మేజర్ న్యూస్) :** తెలుగు సాహిత్యంలో నిత్య స్మరణీయుడు మహాకవి గుర్రం జాషువా నిలుస్తాడని ప్రముఖ సాహితీవేత్త గన్నమరాజు గిరిజ మనోహరరాజు అన్నారు. ఆదివారం మహాకవి గుర్రం జాషువా 130వ జయంతి సందర్భంగా జాషువా సాహిత్య వేదిక ఖమ్మం అధ్యక్షులు ప్రముఖ కవి విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రముఖ కవి విమర్శకులు పరిశోధకులు కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ విశ్రాంత ఆచార్యులు బన్న అయిలయ్య కు మన కాలపు జాషువా అవార్డు ను అందజేశారు. ఖమ్మంలోని జెడ్పీ కార్యాలయంలో జరిగిన ఈ సభలో గిరిజా మనోహరరాజు మాట్లాడుతూ జాషువా జీవితానికి అయిలయ్య జీవితానికి దగ్గర పోలికలు ఉన్నాయన్నారు. ఆధునిక తెలుగు సాహిత్యంలో నలభై ఏళ్లుగా కవిగా పరిశోధకుడిగా, పరిశోధనా మార్గదర్శిగా అనేక లోతైన పరిశోధనలు చేయించారని తెలిపారు. అనంతరం అవార్డుని అందజేశారు ఈ సందర్భంగా అయిలయ్య ప్రతిస్పందనగా మాట్లాడుతూ ఖమ్మం లో జాషువా అవార్డు తీసుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. సాహిత్యానికి నిత్య కేంద్రంగా ఉంటూ రెండు రాష్ట్రాల్లో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు .కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా ఇల్లందు, తొర్రూరు డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ డా.వై.చిన అప్పయ్య, డా.బి.రాములు, గౌరవ అతిథులుగా కొత్తపల్లి గురుప్రసాద్, పంజాల అయిలయ్య, కిన్నెర వెంకటేశ్వర్లు, పురిమళ్ల సునంద డా.బాలు నిర్మల, జాషువా సాహిత్య వేదిక కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మం కవులు కళాకారులు సాహిత్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి స్థానంలో బీఆర్ఎస్ పోటీ చేస్తుంది

### కలిసొచ్చే పార్టీలతో స్థానిక బరిలో ముందుకు

### బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ అన్ని స్థానాలలో పోటీ చేస్తుందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం అత్యవసర సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసినందున్న ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్దంగా ఉండాలని సూచించారు. మండలం లోని అన్ని సర్పంచ్,ఎంపీటీసీ, జడ్పీటీసీ,ఎంపీపీ స్థానాలకు పోటీ చేస్తుందని తెలిపారు.అదే క్రమంలో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు బీఆర్ఎస్ తో కలిసొచ్చే పార్టీలతో పొత్తు కు సిద్ధమని పేర్కొన్నారు.స్థానిక ఎన్నికలలో సత్తా చాటేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు.ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ఓట్ల ను అభ్యర్థించాలని సూచించారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు కోటి సైదా రెడ్డి, శాఖమూరి సతీష్,వి శ్రీనివాసరావు,కాసాని నాగేశ్వరరావు,మరికంటి వేణుబాబు,కామదాన ప్రవీణ్,యాతాకుల భాస్కర్,సోడే కొంగు ప్రశాంత్,వాజిద్ ,షేక్ హుస్సేన్,గడ్డం లక్ష్మయ్య, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి సిపిఎం నిరంతరం సహకరిస్తుంది

## సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** అభివృద్ధికి సిపిఎం నిరంతరం సహకరిస్తుందని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అభివృద్ధి అంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిబంధనలకు విరుద్ధంగా కాంగ్రెస్ వాళ్లకే ఇవ్వడం కాదని రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ ఇవ్వడమన్నారు. సోమవారం మండల పరిధిలోని గోవిందాపురం -ఎల్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం నారాయణపురంలో ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రతిపక్షాల ఆందోళనలు అర్థంపర్థం లేనివని విమర్శించడం ఆయన స్థాయికి తగదన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఇందిరమ్మ కమిటీలు వేసి కాంగ్రెస్ పార్టీ వారికే సంక్షేమ పథకాలు అందించడమే అభివృద్ధి అని మల్లు భట్టి విక్రమార్క కొత్త నిర్వచనం చెప్పడం వింతగా ఉందన్నారు. అభివృద్ధికి సహకరించండి అని కోరడం విడ్డూరంగా ఉందన్నారు. మధిర నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇల్లు ఏ ప్రాతిపదికన ఏ పార్టీకి చెందిన వారికి ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. అభివృద్ధి అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇళ్లపై బహిరంగ చర్చకి సిపిఎం సిద్ధమన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సిపిఎం ను విమర్శించటం విడ్డూరంగా ఉందన్నారు. ఇందిరమ్మ కమిటీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, ఆ పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, మండల సిపిఎం కార్యదర్శి కిలారు సురేష్, నాయకులు పడకంటి మురళి, జొన్నలగడ్డ సునీత తదితరులు పాల్గొన్నారు.

# సమ సమాజ స్థాపనే కెవిపిఎస్ లక్ష్యం

## కెవిపిఎస్ మండల మహాసభలో నందిపాటి మనోహర్




**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** దేశంలో పేట్రేకపోతున్న మనువాదాన్ని కెవిపిఎస్ ఉద్యమాలతో సమ సమాజ స్థాపనే లక్ష్యంగా పనిచేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్ పేర్కొన్నారు మండల పరిధిలోని జానకిపురం తేజ ఫంక్షన్ హాల్లో కెవిపిఎస్ నాలుగో మండల మహాసభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నందిపాటి మనోహర్ మాట్లాడుతూ పల్లెల్లో కుల వివక్షతను అంతమొందించేందుకు కెవిపిఎస్ కంకణం కట్టుకొని పనిచేయాలన్నారు దేశవ్యాప్తంగా అమలవుతున్న రిజర్వేషన్లను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు అంతే కాకుండా సంక్షేమ హాస్టల్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని డిప్యూటీ సీఎం ప్రత్యేక శ్రద్ధ చూపి సంక్షేమ హాస్టల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలన్నారు ప్రతి ఒక్కరూ కుల వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా ప్రజా సమస్యలపై నిత్యం కెవిపిఎస్ కార్యకర్తలు పని చేయాలన్నారు కెవిపిఎస్ ఆధ్వర్యంలో తేజ ఫంక్షన్ హాల్ నుంచి జానకిపురం ప్రధాన సెంటర్ వరకు కెవిపిఎస్ ర్యాలీగా బయలుదేరి మహనీయులు డా. బాబాసాహెబ్ అంబేద్కర్, జగ్జీవన్ రావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి జెండా ఆవిష్కరించారు అనంతరం నూతన కెవిపిఎస్ మండల కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కెవిపిఎస్ మండల అధ్యక్షులుగా రామాపురం గ్రామానికి చెందిన గార్లపాటి రమేష్ , మండల కార్యదర్శిగా తూటికుంట్ల గ్రామానికి చెందిన నోముల పుల్లయ్యను వీరితో పాటు మరో 12 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ జిల్లా నాయకులు కర్లకుంట నరేష్ రైతు సంఘం నాయకులు కిలారు సురేష్ చింతలచెరువు కోటేశ్వరావు , బానోతు నరేష్, తాళ్లూరి బాబు, ఉప్పర శీను, మంద సత్యానందం, ఆయా గ్రామాల కెవిపిఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## బాంబ్ బ్లాస్టింగ్ వల్ల నష్టపోతున్న పేదలకు నష్టపరిహారం చెల్లించాలి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** సత్తుపల్లి పట్నంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇయ్యాలని ముఖ్యంగా ద్వారకాపురి కాలనీలో ఇళ్ల స్థలాలు లేక ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని ఉంటున్న వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి పట్టాలు పంపిణీ చేయాలని సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ వల్ల నష్టపోతున్న ఇళ్లకు నష్టపరిహారం చెల్లించి వారి నాదుకోవాలని కోరుతూ సిపిఐ సత్తుపల్లి ద్వారకాపురి కాలనీ శాఖ కమిటీ ఆధ్వర్యంలో సత్తుపల్లి లో భారీ ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ కు వినతి పత్రం జరిగింది . ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ సత్తుపల్లి పట్నంలో వేలాదిమంది పేదలు ఇళ్ల స్థలాలు లేక ఒక్కొక్క ఇంట్లో మూడు నాలుగు కుటుం బాలు నివాసం ఉన్నాయని గత టిఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూములు పేరుతో పేదలను మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ పట్నంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు . ముఖ్యంగా ద్వారకాపురి కాలనీ విరాట్ నగర్ ప్రాంతాల్లో బాంబ్ బ్లాస్టింగ్ వల్ల ఇల్లు పగుళ్లు వచ్చి అనేక ఇబ్బందులు పడుతున్నారని వర్షానికి తడుస్తూ ఎప్పుడు కూలిపోతాయో తెలియక ఆందోళనలో జీవిస్తున్నారని ఎన్టీఆర్ కాలనీ వెంగళరావు నగర్ లో మరమ్మతులు చేసినట్టు ద్వారకాపురి కాలనీ విరాట్ నగర్ లో కూడా మరమ్మత్తులు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు . అదేవిధంగా ఎన్టీఆర్ కెనాల్ ఉండటం వల్ల చెట్లు పో దలు పెరిగి పాములు ఇళ్లల్లో చొరబడుతున్నాయని పాములతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎన్టీఆర్ కెనాల్ వెంటనే కూర్చోవేసి పేదలకు ఇళ్లస్థలాలకు పంపిణీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు .అదేవిధంగా 33 కెవి లైన్ కరెంటు సమస్య పరిష్కారం చేయాలని సత్తుపల్లి ఏడీ ని కలిసి ఎన్నవంచటం జరిగిందని త్వరలోనే వాటిని పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్టు దండు ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య ద్వారకాపురి కాలనీ శాఖ కార్యదర్శి ఎరజాల రాజశేఖర్ శేఖర్ ద్వారకాపురి కాలనీ శాఖ అధ్యక్షుడు సీమోను నాగరాజు మహేష్ కాసిం మాలతి పద్మ తులసి మాణిక్యం నాగన్న సూరయ్య శ్రీదేవి వెంకటమ్మ రమణమ్మ సుబ్రహ్మణ్యం బ్రహ్మం చారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 14వ డివిజన్ కొత్తగూడెంలో మహా అన్న ప్రసాదాల వితరణ





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ఖమ్మం నగరం 14వ డివిజన్ కొత్తగూడెం లో సిపిఐ కార్యాలయం ఎదుట శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఖమ్మం అర్బన్ ఖానాపూరం హవేలీ పోలీస్ స్టేషన్ ఎస్సైలు దాట్ల శ్రావణ్ కుమార్, కె.మధు, కార్పొరేటర్ రావూరి కరుణ, ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు లు హాజరయ్యారు. అమ్మవారి మండపంలో పూజా కార్యక్రమాలతో అమ్మవారికి నైవేద్యం అందించి తదనంతరం వేలాదిగా వచ్చిన భక్తులకు అన్న ప్రసాదాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మహా అన్న ప్రసాదాల వితరణకు దాతలు కొత్తగూడెం ప్రాంత ప్రజల సహకారంతో నిర్వహించామని గత మూడు సంవత్సరాల నుంచి ఈ ప్రాంతంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు కొత్తగూడెం సిపిఐ కార్యాలయం ఎదుట అమ్మవారి ప్రతిష్టాపన చేసి నవరాత్రి ఉత్సవాలతో పాటు గత అనేక సంవత్సరాలుగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించటం సంతోషకరమైన విషయమని. ఈ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు నిర్వహిస్తున్న మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం అమ్మవారి ఇచ్చిన ఓ గొప్ప అవకాశం అని ఆ అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ చల్లగా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని తెలిపారు. దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పూజలు, బతుకమ్మ సంబరాల సందర్భంగా సాంస్కృతిక కార్య క్రమాలు జరుపుకోవడం వల్ల అమ్మవారి దీవెనలతో పాటు ప్రత్యేక శోభను తీసుకొస్తాయని కొనియాడుతూ అమ్మవారి ఆశీస్సులతో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు ఇంత ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు వారికి ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియజే శారు. ఖమ్మం నగర, కొత్తగూడెం ప్రాంత ప్రజలకు దసర,బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్. యాకూబ్, గద్దం నాగయ్య, జొనలగడ్డ వెంకటేశ్వర్లు, చాగంటి వెంకటనర్సయ్య, పొట్ట ప్రసాద్, ఎస్ కే మీరా, ముద్ర పోయిన అప్పారావు, బుడిగ వెంకన్న, మాకనబోయిన నాగేశ్వరరావు, ఎస్.కె ఫకీర్, పగడాల వెంకటేశ్వర్లు, చింతకాయల లక్ష్మీనారాయణ, జంగాల రాజు, లక్క రేణుక, అమరారపు వెంకటమ్మ, బుడిగె ఉపేందర్, పగడాల శ్రీనివాసరావు, చింతకాయల హనుమంతరావు, ఎస్కే లాల్ టెంట్, కర్రి కళావతి, రామానుజం లాలమ్మ, శీతల రమాదేవి, చాగంటి వెంకన్నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# వివిధ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ పండుగ సందడి

## మహిళలు బతుకమ్మ ఆడటం వల్ల ఐక్యతా బలపడుతుంది

## ఆడబిడ్డల ఆత్మగౌరవం...సంస్కృతి ప్రతీక బతుకమ్మ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని భైరవనపల్లి గ్రామంలో ఆడబిడ్డల ఆత్మగౌరవం సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ ను జరుపుకోవాలని గోళ్ల శ్రీనివాస్ రావు, బాలిన కృష్ణంరాజు అన్నారు. సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా సోమవారం మండల లోని భైరవునిపల్లి గ్రామంలో మిత్రపక్షాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మహిళలు సమిష్టిగా బతుకమ్మ ఆడటం వల్ల సాంఘిక ఐక్యతా బలపడుతుంది అని అన్నారు. పక్రృతి ప్రసాదించిన తంగేడు,గునగ బంతి మరియు రంగు రంగుల పూలతో బతుకమ్మను అలంకరించి మహిళలు ఆట పాటలతో పండుగా చేసుకోవడం కన్నులపండుగగా ఉంది తెలిపారు. ఈ



కార్యక్రమంలో గ్రామ పెద్దలు కనకబండి సీతారాములు, గుండపనేని లక్ష్మణరావు, కనకబండి రామయ్య,నూక హనుమంత రావు, మరికంటి రమేష్, పోలంపల్లి నారాయణ,గండు సైదులు, ముత్యల వేంకటేశ్వరరావు,మల్లేబోయిన శ్రీనివాస్ రావు, మరికంటి ఉమారాణీ, బుర్ర విజయమ్మ,చిలివేరు రేణుబాబు, బుర్ర నాగభూషణం, గోపి ఉపేందర్, ఆలేటి మహేష్ పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా భవాని ఉత్సవ లికమిటీ ఆధ్వర్యంలో వేలాది మహిళా భక్తులచే కుంకుమ పూజా కార్యక్రమం







**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్** : 48వ డివిజన్ వెంకటేశ్వర నగర్ లో శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం అమ్మవారి మండపం వద్ద వేలాదిమంది మహిళా భక్తులచే కుంకుమ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ నిర్వాహకులుగా 48వ లిడివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు కుటుంబ సభ్యులు పాల్గొని భక్తులకు సకల ఏర్పాట్లతో అమ్మవారి ఆశీస్సులు పొందే విధంగా భక్తిశ్రద్ధలతో నిర్విరామంగా రెండు గంటల పాటు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ భక్తి పర్వ కార్యక్రమాన్ని ఉద్దేశించి తోట గోవిందమ్మ రామారావు గార్ల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అనేకమంది దాతల సహాయ సహకారాలతో నిర్విరామంగా మూడు వార్షికోత్సవాలను పూర్తి చేసుకుని 4వ వార్షికోత్సవంలో భాగంగా ఈ సంవత్సరం అమ్మవారి ఆగమన కార్యక్రమాన్ని వేలాది భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించి అమ్మవారి ప్రతిష్టాపన చేసి భక్తులకు దైవదర్శనాన్ని కలిగిస్తున్నామని. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా వారి కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని ఆ దేవి అనుగ్రహం మనందరిపై ఉండాలని ప్రార్థిస్తూ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం ఈ కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళ భక్తులకు తోట కుటుంబ సభ్యుల తరపున అమ్మవారి కానుకను అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ సభ్యులు తోట రమేష్ ,తోట లక్ష్మణ్, నర్సింగ్ శెట్టి మానస, ధరణి, బింగి రవి, సాంబశివరావు, రవీందర్, కునుపూరి మహేష్, కునుపురి మధు, ప్రవీణ్, వినయ్, రాజేంద్రప్రసాద్, దొడ్డ పుల్లయ్య, వీరబాబు, మోటే నాగేశ్వరరావు యాదగిరి, వీడాల సందీప్, చిట్యాల శివ కాటం సంపత్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం అమ్మవారి మండపం వద్ద వేలాదిమంది మహిళా భక్తులచే కుంకుమ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ నిర్వాహకులుగా 48వ లిడివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు కుటుంబ సభ్యులు పాల్గొని భక్తులకు సకల ఏర్పాట్లతో అమ్మవారి ఆశీస్సులు పొందే విధంగా భక్తిశ్రద్ధలతో నిర్విరామంగా రెండు గంటల పాటు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ భక్తి పర్వ కార్యక్రమాన్ని ఉద్దేశించి తోట గోవిందమ్మ రామారావు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అనేకమంది దాతల సహాయ సహకారాలతో నిర్విరామంగా మూడు వార్షికోత్సవాలను పూర్తి చేసుకుని 4వ వార్షికోత్సవంలో భాగంగా ఈ సంవత్సరం అమ్మవారి ఆగమన కార్యక్రమాన్ని వేలాది భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించి అమ్మవారి ప్రతిష్టాపన చేసి భక్తులకు దైవదర్శనాన్ని కలిగిస్తున్నామని. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా వారి కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని ఆ దేవి అనుగ్రహం మనందరిపై ఉండాలని ప్రార్థిస్తూ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం ఈ కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళ భక్తులకు తోట కుటుంబ సభ్యుల తరపున అమ్మవారి కానుకను అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ సభ్యులు తోట రమేష్ ,తోట లక్ష్మణ్, నర్సింగ్ శెట్టి మానస, ధరణి, బింగి రవి, సాంబశివరావు, రవీందర్, కునుపూరి మహేష్, కునుపురి మధు, ప్రవీణ్, వినయ్, రాజేంద్రప్రసాద్, దొడ్డ పుల్లయ్య, వీరబాబు, మోటే నాగేశ్వరరావు యాదగిరి, వీడాల సందీప్, చిట్యాల శివ కాటం సంపత్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం మండల జడ్పీటిసి ని యువజన కాంగ్రెస్ వారికి కేటాయించాలి. గూగులోత్ మోహన్ ఎన్ ఐ సి యు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్** : తిరుమలాయపాలెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా తనకు అవకాశం ఇవ్వాలని, గత 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వంపై అలుపెరగని పోరాటం చేసిన తమకి అవకాశం ఇవ్వాలని అప్పటి సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క కి మరియు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మండల కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసి వినతి పత్రం అందజేశారు. నిస్వార్థ నాయకుడు న్ ఐ సి యూ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడిగా మరియు ప్రస్తుత పాలేరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేస్తున్న గుగులోత్ మోహన్ అమ్మ అయిన గుగులోత్ సుగుణ కి లేదా యువజన కాంగ్రెస్ వారికి లేదా మొదటినుండి కాంగ్రెస్ పార్టీ ఉన్నవారికి తిరుమలయాపాలెం మండలం జడ్పీటిసి అభ్యర్థిగా ప్రకటించాలని తెలియజేశారు .



## ఖమ్మం రైల్వే కాలనీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**తొమ్మిదో రోజు ముగిసిన వేడుకలు..కమిటీ ఆధ్వర్యంలో బహుమతులు అందజేత**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్** : ఖమ్మం పట్టణంలోని కైకొండాయిగూడెం ఒకటో డివిజన్ రైల్వే కాలనీలోని రోడ్డు నెంబర్ మూడు నాలుగు ప్రధాన సెంటర్లో ఏర్పాటు చేసినటువంటి సద్దులబతుకమ్మ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా తొమ్మిదో రోజు చివరి రోజు కావడంతో వేడుకలకు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘనంగా బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా మహిళా మణులు పువ్వులతో బతుకమ్మను అలంకరించి చేసిన ఆటపాటలో నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ వేడుకలు సందర్భంగా మొదటి రోజు,ఐదో రోజు,తొమ్మిదో రోజు బతుకమ్మ వేడుకలకు బతుకమ్మలను ముస్తాబు చేసి పూలతో అలంకరించి ఆకట్టుకున్నటువంటి బతుకమ్మలను జడ్జీలు సెలెక్ట్ చేసి బహుమతులను అందించే విధంగా తీర్మానం చేశారు.ఈ సందర్భంగా రైల్వే కాలనీ ప్రముఖ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు.ఈ వేడుకల్లో కాలనీలోని ప్రముఖులు మహిళా మణులు చిన్నలు పెద్దలు, కులాలు, మతాలు, రాజకీయాలకతీతంగా అత్యధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను జయప్రదం చేశారు.అనంతరం బతుకమ్మలను మహిళా మణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లి నిమజ్జనం చేసి వేడుకలను ముగించారు.ఈ సందర్భంగా మహిళా మణులు ఆ బతుకమ్మ దీవెనలు ఈ సంవత్సరం ప్రతి కుటుంబం పై ఉండాలని చల్లగా దీవించాలని పిల్ల పాపలను చల్లగా కాచి కాపాడాలని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆ బతకమ్మ దీవెనలు ప్రతి కుటుంబం పై ఉండాలని వారు ఆకాంక్షించి బతకమును కోరుకున్నారు.



## అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శంఖుస్థాపన

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** : రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం మండలం లో పర్యటించారు.మండలం లోని అమ్మగూడెం లో బీటీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.కొరట్లగూడెం, గువ్వలగూడెం లో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించారు. కోనాయిగూడెం, నేలకొండపల్లి గ్రామాలలో సీసీ రోడ్ల కు శంఖుస్థాపన చేశారు.పలువురు మంత్రి ని కలిసి వివిధ సమస్యల పై విన్నవించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, భద్రయ్య,బచ్చలకూరి నాగరాజు,జెర్రిపోతుల అంజిని,బొడ్డు బొందయ్య, అడపాల రామారావు, నల్లాని మల్లిఖార్జునావు.రాయపూడి నవీన్,నంబూరి రామారావు,యర్రబోయిన నర్సయ్య,పెంటమళ్ళ పుల్లమ్మ,కొచ్చర్ల శ్రీనివాసరావు,కొమ్మినేని పుష్పవతి,మేకల వెంకటేశ్వర్లు,కొమ్మినేని విజయబాబు,కడియాల నరేష్,ఇస్లావత్ బాలాజీ సుభద్ర తదితరులు పాల్గొన్నారు.



## 18వ డివిజన్లో సాగనంపిన సద్దుల బతుకమ్మ

**ఖమ్మం సూర్య న్యూస్:** దసరా ఉత్సవాలు, బతుకమ్మ వేడుకలలో భాగంగా గత తొమ్మిది రోజులుగా ఆటలు ఆడి పాటలు పాడి వేడుకలు నిర్వహించిన బతుకమ్మలను సోమవారం సద్దుల బతుకమ్మ పేరిట సాగనంపారు. ఖమ్మం నగరం 18వ డివిజన్ కార్పొరేటర్ మందడపు మనోహర్ ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా ఆటపాటలతో మహిళలు తీరో క పువ్వులు పేర్చి బతుకమ్మను పేర్చి ఆటలాడి పాటలు పాడిన బతుకమ్మలను చివరి రోజైనా సద్దుల బతుకమ్మను ఘనంగా సాగనంపారు. వెళ్లి రా బతుకమ్మ వెళ్లి రావమ్మా మళ్లీ రావమ్మా మమ్ము కాపాడువమ్మ అంటూ బతుకమ్మ పాటలు సాగనంపి మున్నేరు నదిలో నిమజ్జనం చేశారు.



## పార్టీకి సూరయ్య సేవలు మరువలేనివి

**ఖమ్మం సూర్య టౌన్, :** కాంగ్రెస్ అభివృద్ధికి బండారు సూరయ్య చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు అన్నారు. ఖమ్మం రూరల్ మండలం గుదిమళ్ల గ్రామం నందు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ ఫంక్షన్ హాల్ నందు సోమవారం కీర్తి శేషులు బండారు సూరయ్య దశ దిన కర్మకు హాజరయ్యి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా సూరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుపులేటి దేవేందర్, ఖమ్మం నగర కార్పొరేటర్ చామకూరి వెంకన్న,ఎర్రా అప్పారావు,జి శ్రీదేవి,జివివిఎల్ నరసింహారావు, మాటేటి రవి తదితరులు పాల్గొన్నారు.




## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అడిషనల్ డీసీపీ

**ఖమ్మం సూర్య బ్యూరో** : అడిషనల్ డీసీపీ ( అడ్మిన్)గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బి.రామానుజం సోమవారం రాత్రి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని గట్టయ్య సెంటర్ లోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు.



# మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎన్నికలు

**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 42శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలు**

**అభ్యర్థుల ఎంపికలో పారదర్శకతకు మండలాల వారీగా కమిటీలు**

**గ్రామాలన్నింటికి చేరిన సంక్షేమ పథకాలు... అభ్యర్థులకు బలమవుతాయి**





**కూసుమంచి :** మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఆయా గ్రామాల్లోని ప్రతీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలాల వారీగా సోమవారం ఆయన పార్టీ పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ....ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీఓ జారీ చేసి ఎన్నికలకు సిద్ధమైంది. ఆ జాబితా ప్రకారమే ఎన్నికలు జరుగుతాయి. ఇప్పటికే ఏ గ్రామంలో ఏ రిజర్వేషన్ అనే జాబితా వెలువడింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓను కొందరు హైకోర్టులో సవాలు చేశారు. అక్టోబర్ 8న హైకోర్టు తీర్పు వెలువడనుంది. ఆ తీర్పును స్వాగతిస్తూ... కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. గడిచిన 21 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని మంత్రి గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, మౌలిక వసతులు ఇలా గ్రామాలన్నింటికీ చేరాయని వివరించారు. "ఈ పథకాలు అభ్యర్థుల విజయానికి ప్రధాన బలం అవుతాయి" అని అన్నారు. గ్రామాల్లో విభేదాలు ఉన్నా వాటిని చర్చల ద్వారా పరిష్కరించి ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత కోసం ప్రతి మండలానికి తొమ్మిది మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఒకే గ్రామం నుండి అనేక మంది ఆశావహులు ఉన్నప్పుడు గెలుపు అవకాశాలు, పార్టీపై విధేయతను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థులను ఖరారు చేస్తామని తెలిపారు. రిజర్వేషన్ల కారణంగా పోటీకి దూరమైన వారికి వేరే అవకాశాలు కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవు" అని మంత్రి పొంగులేటి హెచ్చరించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు బెల్లం శ్రీనివాస్



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జింకలగూడెం గ్రామానికి చెందిన గ్రేటర్ ఇన్ఫ్రా చైర్మన్ సయ్యద్ ఇమాం తమ్ముడు అయినా సయ్యద్ సైదా కుమారుడు హఫీజ్ సయ్యద్ అబ్దుల్ రెహ్మాన్ రిసెప్షన్ కు వెళ్లి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ గ్రేటర్ ఇన్ఫ్రా చైర్మన్ సయ్యద్ ఇమామ్ మండల కాంగ్రెస్ షేక్ కరీం నాయకులు పోట్ల కిరణ్ ఎస్కే సైదా కొంపెల్లి జగన్నాథం షేక్ నజీర్ మాజీ సర్పంచ్ లింగన్న బానోత్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**కల్లూరు సెప్టెంబర్ 29 (సూర్య న్యూస్) :** కల్లూరు మున్సిపాలిటీ పరిధి శాంతినగర్ కి చెందిన ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు (రిటైర్డ్ పంచాయతీ డిపార్ట్మెంట్) మనవరాలు వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి లక్కినేని రఘు, మేకల కృష్ణ, టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మాజీ వార్డు సభ్యులు ఖమ్మం పాటి స్వరూప రమేష్, దార్ల నరసింహారావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, సిహెచ్ కిరణ్ ,ఏనుగుల అంజి, చారు గుండ్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ టు ఆఫీసర్ గా ఎన్నికైన బచ్చలకూరి అజయ్ కుమార్





**తల్లిదండ్రుల ఆశీర్వాదాలే నా ఎన్నిక కు కారణం... అజయ్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోరట్ల గూడెం గ్రామంలో మాజీ గ్రామ సర్పంచ్ బచ్చలకూరి చిన్న మైసయ్య – జ్యోతి కుమారుడు అజయ్ కుమార్ కు ప్రభుత్వం ఆదివారం వెల్లడైన గ్రూపు టు పరీక్షల్లో గ్రూపు టు ఆఫీసరుగా సెలెక్ట్ కావడం సంతోషం కలిగించిందని తల్లిదండ్రులు వెల్లడించారు. కుమారుడు సాధించిన విజయానికి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ... తల్లిదండ్రులు పెద్దల ఆశీస్సులతో ఈ అరుదైన గౌరవాన్ని పొందానని అన్నారు. కష్టపడి చదివితే...ప్రభుత్వ ఉద్యోగం సంపాదించటం సులువు అన్నారు. నా తల్లిదండ్రులు... ఆశీస్సులతో చదివి సాధించటం సులువైనది అన్నారు. ప్రభుత్వ ఆఫీసర్ గా ఎన్నిక కావాలనే తల్లిదండ్రుల కోరిక...నెరవేరిందని వెల్లడించారు. కష్టపడి చదివితే సాధించటం కష్టం ఏది కాదన్నారు. ఈ విజయాన్ని సాధించడానికి తల్లిదండ్రులతో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు.

# పాలపిట్ట - రైతు నేస్తం, రాష్ట్ర గౌరవం







**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 29 :** దసరా పండుగ రోజున పాలపిట్ట కనిపిస్తే శుభం అని మన సంస్కృతిలో విశ్వసిస్తారు. అందుకే ఇది ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యతతో పాటు ప్రకృతి పరిరక్షణలోనూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించింది. భారతదేశంలో 1300కు పైగా పక్షి జాతులు ఉన్నాయి. వాటిలో 342 జాతులపై సర్వే చేయగా, 178 జాతులు ప్రమాదంలో లేదా అంతరించిపోతున్న వర్గంలోకి చేరుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాలపిట్ట కూడా వాటిలో ఒకటి కావడంతో దాని సంరక్షణ చాలా అవసరం. రైతు మిత్రుడు పాలపిట్ట అనేక రకాల కీటకాలను తిని పంటలను రక్షిస్తుంది. రైతుకు నష్టం కలిగించే పురుగులను తిని, పంట దిగుబడిని కాపాడుతుంది. అందుకే దీనిని రైతు నేస్తం అని పిలుస్తారు. జీవన వాతావరణం వర్షాభావం ఎక్కువగా ఉండే ప్రాంతాలు గడ్డి మైదానాలు పొలాలు చిట్టడులు ఇలాంటి ప్రాంతాల్లో పాలపిట్ట జీవిస్తుంది. రాష్ట్ర పక్షి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే పాలపిట్టను రాష్ట్ర పక్షిగా గుర్తించింది. ఇది మన గౌరవ చిహ్నం. అందువల్ల దీన్ని పట్టుకోవడం, పంజరాల్లో పెట్టడం, హింసించడం, వ్యాపారం చేయడం చట్టవిరుద్ధం. మన బాధ్యత ప్రకృతిలోనే పాలపిట్టను చూడాలి. పిల్లలకు పాలపిట్ట ప్రాముఖ్యతను చెప్పాలి. దీన్ని సంరక్షించడమే కాదు, దాని నివాస వాతావరణాన్ని కాపాడాలి. ప్రచార కార్యక్రమం హైదరాబాద్లో అరణ్య భవన్ నందు తెలంగాణ అటవీ శాఖ వన్యప్రాణి అధికారి శ్రీ శంకరన్ గారు కల్లూరు నివాసి గ్రీన్ వారియర్ చంద్రశేఖర్ కు ప్రచార నిమిత్తం ఈరోజు పోస్టర్ ని అందచేశారు. పాలపిట్ట పరిరక్షణ కోసం ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు

# సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్





**సూర్య ప్రతినిధి ఖమ్మం :** తొమ్మిదో రోజు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ సందర్భంగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాల్వ వద్దులో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాట్ను కమిషనర్ సోమ వారం సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. బతుకమ్మ ఘాట్ పరిసరాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అంతరాయాలు లేకుండా సజావుగా కార్యక్రమం కొనసాగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు మరియు శానిటేషన్ సిబ్బందికి డిప్యూటీ కమిషనర్ కి ఆదేశాలు ఇచ్చారు. అలాగే, ఘాట్ పరిసరాల్లో శుభ్రత, లైట్ల ఏర్పాటు భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పర్యవేక్షించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.

# వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్గా బాధ్యతలు చేపట్టిన రేచర్ల మల్లేశ్వరికి సన్మానం..!

**స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి టీపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు కి కృతజ్ఞతలు తెలిపిన రేచర్ల మల్లేశ్వరి..!**



**సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్,:-** వైరా వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన రేచర్ల మల్లేశ్వరి కి టీపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు ఘనంగా సన్మానించారు. అనంతరం వ్యవసాయ డైరెక్టర్ రేచర్ల మల్లేశ్వరి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గట్ల రంగారావుకి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకి కృతజ్ఞతలు తెలిపారు. తన పదవికి న్యాయం చేస్తానని ఒక రైతుబిడ్డగా, రైతుల పక్షాన నిలబడుతానని రైతులు పండించిన ప్రతి గింజను, కొనుగోలు చేసే విధంగా సహకరిస్తానని అన్నారు. వ్యవసాయ పంటను నిల్వ చేయడానికి గోదాం లో కావాల్సిన సౌకర్యాల కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో. కట్ల రంగారావు, కట్ల నాగరాజు, కట్ల సంతోష్, నార్ల రమేష్, దగ్గుపాటి వీరరాజు,భాస్కర్, రేచర్ల నాగేశ్వరరావు,రేచర్ల రామారావు,ఆది శ్రీకాంత్ (బాబి),రేచర్ల వుల్లయ్య,రేచర్ల ప్రభాకర్ రావు,రేచర్ల రాముడు, రేచర్ల సాయిరాం, వీరబాబు. తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గఅమ్మవారి దేవాలయంలో ఘనంగా సరస్వతి పూజ






చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని స్థానిక బాబు క్యాంపులోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో సోమవారం దేవీ నవరాత్రుల వేడుకలు భక్తి శ్రద్ధలతో సాగాయి. అమ్మవారి జన్మ నక్షత్రమైన మూల నక్షత్రం సందర్భంగా ప్రత్యేకంగా సరస్వతి పూజ నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచే దేవాలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ కనిపించింది. అమ్మవారికి కుంకుమపూజలు, ప్రత్యేకనైవేద్యాలు సమర్పించగా, భక్తులు "జై కనకదుర్గమ్మ" నినాదాలతో గర్భగుడి మారుమ్రోగించారు. మహిళలు సంప్రదాయ వేషధారణలో తళుకులీనగా దర్శనార్థం వచ్చి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ కుంచె సత్యనారాయణ మాట్లాడుతూ "ప్రతి ఏడాది నవరాత్రులలో మూల నక్షత్ర దినం ఎంతో ప్రత్యేకమైంది. భక్తులు అమ్మవారి అనుగ్రహంతోసుఖసంతోషాలు శాంతి, సంపదలు పొందాలని కోరుకుంటారు. ఈసారి కూడా కార్యక్రమాలువిజయవంతంగా జరిగాయి" అని తెలిపారు. పూజా కార్యక్రమాలలో పిల్లలు, పెద్దలు, బస్తీవాసులు, భవానీలు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. దేవాలయ పరిసరాలు విద్యుత్ దీపాలతో అలంకరించబడగా, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించి భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం కలిగించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఇందేటి శ్రీనివాస్, వై రామకృష్ణ, సాక పుష్ప రాజ్, మాకే చంద్రరావు, సుబ్బారావు, భాస్కర్, అయిత బత్తుల సురేష్, ఎస్ శివకుమార్, సురేష్, సిహెచ్ దుర్గారావు, బొత్తారెడ్డి, వి సుబ్రహ్మణ్యం, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదికర్మ యోగి అభియన్ పథకం అభివృద్ధికి ఎంతగానో కృషి

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–ఆళ్లపల్లి మండల పరిధిలోని ఐటిడిఏ పిఓ రాహుల్ ఆదేశాల మేరకు మారుమూల గిరిజన ప్రాంతాల సమస్యలు తెలుసుకొని గ్రామ కమిటీ నిర్వహించేందుకు ఆది కర్మయోగి అభియన్ పథకం అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆది కర్మయోగి బిఎఫ్ టి సభ్యులు బాబులాల్, ముత్తయ్య, సీతారాములు, విజయ కుమారి అన్నారు. ఈ మేరకు సోమవారం మర్కోడు గ్రామపంచాయతీలో ఆదికర్మ యోగి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఏర్పాటు చేసి గ్రామ పెద్దలకు, యువకులకు డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ కొమరం శంకర్ బాబు, పెద్దులయ్య, చంద్రశేఖర్,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# పెద్దమ్మగుడిలో 8వ రోజు వైభవంగా ఉత్సవములు

**–మూల నక్షత్రం సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసములు**





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )– మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) లో ఈనెల 22.న ప్రారంభమైన ప్రారంభమైన శ్రీ దేవి శరన్నవరాత్సవాలలో భాగంగా 8వ రోజు సోమవారం సుప్రభాతసేవ, శ్రీ అమ్మవారికి ప్రాత: కాలార్చన, శ్రీ లక్ష్మీగణపతి అనుష్టానములు, వేదపారాయణం, నవగ్రహ జపములు, శ్రీ సూక్త, మన్య సూక్త పారాయణములు, సప్తశతి పారాయణము, శ్రీచక్రార్చన, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, రుద్ర హెూమం నిర్వహించబడినది. అదేవిధంగా మూలానక్షత్రం సందర్భంగా దేవాలయ ఆవరణలో గల కళావేదిక వద్ద అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించి సుమారు 100 మంది చిన్నారులకు అర్చకులచే అక్షర స్వీకార కార్యక్రమము, ఆశీర్వచనము నిర్వహించబడినది. ఈ సామూహిక అక్షరాభ్యాసముల నిమిత్తం వారణాసి శేఖర్రావు దంపతులు, శ్రీనాథ్ ఆటోమోబైల్స్, పాల్వంచ వారు పలకలు, పుస్తకములు, ఇతర వస్తువులను అందచేసారు .

**–నేడు అఆలయంలో టెండర్ –కం–బహిరంగ వేలములు**

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో మంగళవారం రోజున ఉదయం 11.00 గం?ల నుండి దేవస్థానమునకు చెందిన కొత్త కాంప్లెక్సోని షాపు– 1,2,3 లను, పాత కాంప్లెక్సోని షాపు నెం– 01, 03, 04, భక్తులు సమర్పించిన చీరలు ప్రోగుచేసుకునే లైసెన్సుహక్కు, పూలు, పూలదండలు అమ్ముకొనుహక్కు లీజులు హక్కులు పొందుటకు దేవస్థానం తరపున ప్రోగుచేసిన చీరలు, స్క్రాప్ అమ్మకమునకు సీల్డ్ టెండర్–కం–బహిరంగ వేలం నిర్వహించబడును. ఇతర వివరములకు దేవస్థాన కార్యాలయము లో సంప్రదించగలరు.



# ప్రపంచంలో పూలేనే పూజించే ఏకైక పండుగ బతుకమ్మ

**–మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి**





కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని కూలిన హైస్కూల్ వెనుక సద్దుల బతుకమ్మ వేడుకలు మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తదనంతరం బండారి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి ప్రతిగా నిలిచే బతుకమ్మ పండుగ అని తెలిపారు. ధనిక పేదన తేడా లేకుండా ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని తెలిపారు. తెలంగాణ వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన బతుకమ్మ పండుగ అని బండారి తెలిపారుఈ కార్యక్రమంలో గాజుల తిరుపతి, గాజుల శ్రీనివాస్, రజినీకాంత్ బండారి, పందిరాజు తిరుపతి కాళీ పటాన్ నంది శశి, నరసింహ, కుమార్, మహిళలు రూప వండాలి ముందు సుజాత వరాల రాజ్యలక్ష్మి సృజన సౌజన్య సంధ్య రజిత కల్పన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

# ఎంపీ రఘురాం రెడ్డి కి ఘన స్వాగతం పలికిన కొత్వాల

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పాల్వంచ పర్యటనకు వచ్చిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి కి పాల్వంచలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎం ఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ లో వందలాది మంది కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఎదురేగి స్వాగతం పలికారు. ఈసందర్భంగా కొత్వాల ఎంపీ ని శాలువా బొకేలతో సత్కరించారు. ఎంపీ పాల్వంచ లో పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, జాలె జానకి రెడ్డి,బద్ది కిషోర్, వై వెంకటేశ్వర రావు, పైడిపల్లి మహేష్, కాపర్తి వెంకటాచారి, ఉండేటి శాంతి వర్ధన్, ఎస్ కె చాంద్ పాషా, డిష్ నాగేశ్వర రావు, ఎర్రంశెట్టి మధు, వాసుమల్ల సుందర్ రావు, పాకలపాటి రోశయ్య చౌదరి, షేక్ భాషా, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, కటుకూరి శేఖర్ కొత్తపల్లి రవి, శ్రీలతా రెడ్డి, బండి నాగరాజు, బోగిని సందీప్, వాసుమల్ల సోమయ్య, బొందిలి రాంబాబు, కాపా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

